

వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 13 అక్టోబర్ 2023 16 పేజీలు


## ఎన్ఆర్ఈజిఎస్ ద్వారా మంజూరు అయిన పనులను వేగవంతం చేయాలి

**-జిల్లా కలెక్టర్ శశాంక**



మహబూబాబాద్, అక్టోబర్12, ప్రభాతవార్త

ఎన్.ఆర్.ఈ.జి.ఎస్ ద్వారా సాంక్షన్ అయిన పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు. గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి జిల్లా ఫారెస్ట్ అధికారి రవికిరణ్‌తో కలిసి పనుల పర్యవేక్షణపై టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని 9మండలాలలో ఎన్.ఆర్.ఈ.జి.ఎస్ ద్వారా సాంక్షన్..

2లో..

## ఎంపిడిఓ కార్యాలయంలో 25లక్షలు స్వాహా





- ప్రభుత్వం సొమ్ము కంప్యూటర్ ఆపరేటర్ల అకౌంట్లలోకి...
- విచారణకు కలెక్టర్ ఆదేశాలు
- గ్రామపంచాతీలకు కలెక్టర్ సంజాయిషీ నోటీసులా ?
- ఎంపిఓకు మెమో జారీ చేరిన కలెక్టర్

16లో...

మహబూబాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త

జిల్లాలోని నెల్లికుదురు ఎంపిడిఓ కార్యాలయంలో సుమారు రూ.25లక్షల మేర అవినీతి జరిగినట్లు విశ్వసనీయ సమాచారం.వివరాల్లోకి వెళితే..జిల్లాలోని నెల్లికుదురు మండలం ఎంపిడిఓ కార్యాలయంలో ఇటీవల మండలంలోని గ్రామపంచాయతీలకు గ్రామపంచాయతీల బ్లిచింగ్ పౌడర్ మొదలైన మరికొన్ని కొనుగోలు చేసుకున్న సాధరణ ఐటెంలకు గాను బిల్లులు చెల్లించ డానికి గాను, అయా

2లో..



## వెయ్.. విజిలెయ్

- ప్రజల చేతికి బ్రహ్మాస్త్రం
- సి విజిల్ యాప్‌పై పెరుగుతున్న అవగాహన
- ప్రతీ పోలింగ్ బూత్‌లో 50 మంది యువకుల ఎంపిక
- అభ్యర్థుల ప్రలోభాలపై పెరుగుతున్న నిఘా

వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త

ఎన్నికలలో అక్రమాలు.. ప్రలోభాలు.. విద్వేషపూరిత ప్రసం గాలను నిఘా నేత్రం వెంటాడబోతోంది. ఎలక్షన్ కమిషన్ తెచ్చిన సి-విజిల్ యాప్ వినియోగం పెరుగుతుండం, అభ్యర్థులను ముచ్చేమటలు పట్టిస్తోంది. ఒక్క ఫొటోతో యావత్ ఎలక్షన్ కమిషన్ స్పదించేలా ఏర్పాటు చేసిన ఈ యాప్‌పై అధికారులు అవగాహన కల్పిస్తున్నారు. ప్రతీ పోలింగ్ బూత్‌లో 50 మందికి...

తగ్గకుండా యువతను ఎంపిక చేసి ఈ యాప్‌ను వినియోగించేలా కృషి చేస్తున్నారు. దీంతో గల్లిలో జరిగిన అక్రమాలు సైతం క్షణాల్లో డిల్లీ వరకూ చేరబోతున్నాయి. గత ఎన్నికల కన్నా ఈ ఎన్నికలలో ఈయాప్ వినియోగం పెరుగుతుండటం రాజకీయ పార్టీలకు మింగుడు పడని వ్యవహారంగా మారింది. తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల హడావుడి ప్రారంభమైంది. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు చట్ట వ్యతిరేక కార్యక్రమాలు జరగకుండా ఉండేందుకు నిబంధనలు రాజకీయ పార్టీలు ఉల్లంఘించకుండా ఉండేందుకు ఎన్నికల సంఘం సీ విజిల్ యాప్‌ను ప్రవేశపెట్టింది. ఈ యాప్ ద్వారా ప్రతి ఒక్క పౌరుడు తన దృష్టికి వచ్చిన ఎన్నికల ఉల్లంఘన కార్యక్రమాలను ఫిర్యాదు చేయవచ్చు. ఓటర్లను మభ్య పెట్టేందుకు ఎవరైనా అక్రమంగా నగదు, మద్యం, ఇతర వస్తువులను పంపిణీ చేయడం, ఎన్నికల కోడ్ ఉల్లంఘన, అభ్యర్థుల దృష్ప్రవర్తన సంబంధిత ఫొటోలు, వీడియోలను సీ విజిల్ యాప్‌లో అప్‌లోడ్ చేస్తే..

2వ పేజీలో...

## ఎన్నికల బృందాలకు శిక్షణ ఇవ్వడానికి ట్రైనర్స్ సిద్ధంగా ఉండాలి

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య**



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

ఎన్నికల బృందాలకు శిక్షణ ఇవ్వడానికి ట్రేనర్స్ సిద్దంగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఆదేశించారు. గురువారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి సిబ్బందికి ట్రైనింగ్ ఇచ్చే విషయంపై మాస్టర్ ట్రేనర్స్ తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి ప్రతీ...

16లో..

## ఖాకివాలా..... కౌలయమున్నైన వేళ

- కర్కశంగా అత్తను చంపిన అల్లుడు
- మానవత్వం మంట కలిసిన ఘటన
- హన్మకొండ గుండ్ల సింగారంలో దారుణం
- ఆర్థిక లావాదేవీలే ఈ సంఘటనకు కారణమా...?

హన్మకొండ,ప్రభాతవార్త ప్రతినిధి

డబ్బు ఎటువంటి దారుణానికి ఒడిగ డుతుందన్న నానుడి సామెతను తలపించేలా తన కూతురిని..





## ఎన్నికల ప్రవర్తనా నియమావళిని మీడియా... పాటించాలి

9లో..

# ఖాకివాలా...కాలయముడైన వేళ

**హన్మకొండ,ప్రభాతవార్త ప్రతినిధి**

డబ్బు ఎటువంటి దారుణానికి ఒడిగ డుతుందన్న నానుడి సామెతను తలపించేలా తన కూతురిని ఇచ్చిన పాపానికి కాకివల కాలయముడై తన సొంత అత్తను కర్కశంగాకాల్చి చంపిన దారుణ సంఘటన గురువారం హన్మకొండ జిల్లా కేంద్రం లోని గుండ్ల సింగారంలో చోటు చేసు కుంది. స్థానికులు,పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గుండ్ల సింగారంకు చెందిన కమలమ్మ తన కూతుర్ని ఇచ్చిన సొంత అల్లుడే కాలయ ముడై చట్టాన్ని రక్షించాల్సిన బాధ్యత గల పోలీసు ఉద్యోగంలో ఉన్న రామగుండం కమిషనరేట్ పరిధిలోని కొటపల్లి పోలీసుస్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న ప్రసాద్ తన అత్త ఇంటికి వచ్చి కమలమ్మతో ఆర్థిక లావాదేవీలపై గొడవకు దిగడమేకాకుండా తన



సర్వీస్ రివాల్వర్‌తో అత్తపై కాల్పులు జరపగా అక్కడికక్కడే మృతి చెందింది.కాగా తుపాకి శబ్దం విని చుట్టూ పక్కల స్థానికులు ఘటన స్థలానికి చేరుకోగా పారిపోయే ప్రసాద్‌పై స్థానిక ప్రజలు దాడి చేయగా నిందితుడు తీవ్ర గాయాల పాలయ్యాడు.సంఘటన స్థలానికి హుటాహుటిన కేయూ పోలీసులు చేరుకుని గాయపడ్డ కానిస్టేబుల్‌ను ఆసుపత్రికి తరలించారు.కాగా కానిస్టేబుల్ భార్యాభర్తల మధ్య వచ్చిన గొడవల వలన గత కొంతకాలంగా తమ తల్లిగారి ఇంటి వద్దనే ఉంటుంది.కాగా మృతురాలు కమలమ్మ అల్లుడు ప్రసాద్‌ల మధ్య ఆర్థిక లావాదేవీల వ్యవహారం ఉన్నట్లు స్థానికులు చెబుతున్నారు.



# వెయ్.. విజిలెయ్

**వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త**


ఎన్నికలలో అక్రమాలు.. ప్రలోభాలు.. విద్వేషపూరిత ప్రసం గాలను నిఘా నేత్రం వెంటాడ బోతోంది. ఎలక్షన్ కమిషన్ తెచ్చిన సి-విజిల్ యాప్ వినియోగం పెరుగుతుండం, అభ్యర్థులను ముచ్చెమటలు పట్టిస్తోంది. ఒక్క ఫొటోతో యావత్ ఎలక్షన్ కమిషన్ స్పదించేలా ఏర్పాటు చేసిన ఈ యాప్‌పై అధికారులు అవగాహన కల్పిస్తున్నారు. ప్రతీ పోలింగ్ బూత్‌లో 50 మందికి తగ్గకుండా యువతను ఎంపిక చేసి ఈ యాప్‌ను వినియోగించేలా కృషి చేస్తున్నారు. దీంతో గల్లిలో జరిగిన అక్రమాలు సైతం క్షణాల్లో డిల్లీ వరకూ చేరబోతున్నాయి. గత ఎన్నికల కన్నా ఈ ఎన్నికలలో ఈయాప్ వినియోగం పెరుగు తుండటం రాజకీయ పార్టీలకు మింగుడు పడని వ్యవహారంగా మారింది. తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల హడావుడి ప్రారంభ మైంది. ఎన్నికలు సజావుగా నిర్వహిం చేందుకు చట్ట వ్యతిరేక కార్యక్రమాలు జరగకుండా ఉండేందుకు నిబంధనలు రాజకీయ పార్టీలు ఉల్లంఘించకుండా ఉండేందుకు ఎన్నికల సంఘం సీ విజిల్ యాప్‌ను ప్రవేశపెట్టింది. ఈ యాప్ ద్వారా ప్రతి ఒక్క పౌరుడు తన దృష్టికి వచ్చిన ఎన్నికల ఉల్లంఘన కార్య క్రమాలను ఫిర్యాదు చేయ వచ్చు. ఓటర్లను మభ్య పెట్టేందుకు ఎవరైనా అక్రమంగా నగదు, మద్యం, ఇతర వస్తువులను పంపిణీ చేయడం, ఎన్నికల కోడ్ ఉల్లంఘన, అభ్యర్థుల దృష్ప్రవర్తన సంబంధిత ఫొటోలు, వీడియోలను సీ విజిల్ యాప్‌లో అప్‌లోడ్ చేస్తే.. ఫిర్యాదు అందిన వంద నిమిషాల్లో ఎన్నికల విభాగం అధికారులు సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకుంటారు. ప్రజలు తమ దగ్గర స్మార్ట్ ఫోన్ ఉంటే గూగుల్ ప్లేస్టోర్‌లోకి వెళ్లి సీ విజిల్ యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలి. అయితే మీ ఫోన్‌లో స్పీడ్ ఎక్కువగా ఉండే ఇంటర్నెట్ కనెక్షన్, జీపీఎస్ యాక్సెస్ తప్పనిసరి. ఆండ్రాయిడ్ ఆపరేటింగ్ సిస్టమ్ జెల్లీబీన్ కంటే ఎక్కువగానే ఉండాలి. అన్ని స్మార్ట్ ఫోన్లకు ఈ యాప్ సపోర్ట్ చేస్తుంది. ఎన్నికల్లో ఎక్కడైనా అక్రమాలు జరుగుతున్నట్లు తెలిస్తే రహస్యంగా ఫొటోలు తీయాలి. వాటిని సీ విజిల్ యాప్‌లో అప్‌లోడ్ చేసి వివరాలు తెలపాలి. రెండు నిముషాల నిడివిగల వీడియో కూడా అప్‌లోడ్ చేయొచ్చు. ఫొటోలు, వీడియోలు అప్‌లోడ్ చేసే సమయంలో జీపీఎస్ ఆన్‌లో ఉండాలి. అభ్యర్థులు, స్థానిక నాయకులు ఎవరైనా వచ్చి తమ పార్టీకే ఓటు వేయాలని డబ్బులు పంచేందుకు ప్రయత్నించినా మీరు కంప్లైంట్ చేయొచ్చు. అంతేకాదు.. ఎవరైనా సభలు, సమావేశాల్లో విద్వేష పూరితంగా కామెంట్లు చేసినా ఫిర్యాదు ఇవ్వొచ్చు. మీరు పంపిన ఫొటోలు, వీడియోలు నేరుగా భారత, రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు వెళ్తాయి. జీపీఎస్ ట్రాక్ చేసి లొకేషన్ మ్యాప్ చేస్తారు. అక్కడ్నుంచి సమీపంలో ఉన్న డిస్ట్రిక్ట్ కంట్రోల్ రూమ్‌కు వెళ్తాయి. వాటిని మీ లొకేషన్‌కు దగ్గర్లో ఉండే ఎన్నికల బృందాలకు సంబంధిత అధికారులకు పంపిస్తారు. వెంటనే స్పెషల్ పార్టీ రంగంలోకి దిగి అక్రమాలను అడ్డుకుంటాయి. ఇప్పటి వరకు కొన్ని ఫిర్యాదులపై ఇలాగే చర్యలు తీసుకున్నారు. ఇదంతా కొన్ని నిమిషాల్లోనే జరిగిపోతుంది. మీరు కంప్లైంట్ ఇచ్చినప్పుడు మీకు యూనిక్ ఐడీ వస్తుంది. ఆ ఐడీ ద్వారా మీ కంప్లైంట్ స్టేటస్ తెలుసుకోవచ్చు. కంప్లైంట్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంటాయి. ఎలాంటి చర్యలు తీసుకున్నారో కూడా మీకు ఫీడ్ బ్యాక్ వస్తుంది. బాధ్యతగల పౌరులు ఈ యాప్‌ను ఉపయోగించుకుంటే ఎన్నికల్లోత నాయకుల అక్రమాలకు అడ్డుకట్ట పడ్డట్టే. కాబట్టి బాధ్యత గల పౌరులుగా మీరు కూడా ఎన్నికల్లో అక్రమాలపై కంప్లైంట్ ఇవ్వాలనుకుంటే సీ విజిల్ యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలని సంబంధిత అధికారులు తెలుపుతున్నారు. ఈ యాప్ చట్ట వ్యతిరేక కార్యక్రమాలను నిర్మూలించేందుకు ఉపయోగపడుతుందని పేర్కొంటున్నారు.

# సి విజిల్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలి

**జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

సి విజిల్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలని,డబ్బు,మద్యం,బహుమతులు,అక్రమ రవాణాలను అరికట్టాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష అన్నారు.గురువారం రోజున సాయంత్రం ఐడివోసి సమావేశ మందిరంలో జిల్లా స్థాయి ఇంటెలిజెన్స్ కమిటీ సమావేశం నిర్వ హించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శాసనసభ ఎన్నికల దృష్ట్యా జిల్లాలోని ప్రజలకు సి విజిల్ యాప్‌పై విస్తృత అవగాహన కల్పిం చాలని జిల్లాలో ఎక్కడ అయిన అక్రమ మద్యం, డబ్బు,సరుకుల పంపిణీ,రవాణా జరిగి నప్పుడు సాధారణ ప్రజలు కూడా సి విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయ వచ్చని,ఫిర్యాదుదారుని సమా చారం గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.50వేల రూపాయలకు మించి ఆధారాలు లేని డబ్బులను పరిశీలించి సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు.10 లక్షలకు



పైన ఉన్న డబ్బుకు సంబంధించి ఇన్‌కం టాక్స్ శాఖ అధికారులకు తెలియజేయాలని అన్నారు. ఫోటో లేదా వీడియో,ఇతర పత్రాల ద్వారా ఫిర్యాదును యాప్ ద్వారా పంపవచ్చని తెలిపారు.అట్టి సమాచారం మేరకు సమీపంలోని ఫ్లయింగ్ స్క్వాడ్ ఆ ప్రాంతానికి చేరుకొని అట్టి వాటిని పంచనామా,వీడియో గ్రఫీ చేస్తూ స్వాధీనం చేసు కోవడం,వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లో అప్పగించడం జరుగుతుందని,డబ్బుకు సంబంధించిన వాటి నోట్లను డినామినేషన్ తప్పని సరిగా నమోదు చేయాలని,రవాణా చేస్తున్న వారి సంతకం కూడా తీసుకోవాలని తెలిపారు.అట్టి సరుకు,డబ్బు నిజంగా అన్ని రుజువులు ఉన్నట్లయితే జిల్లా కమిటీకి అప్పీలు చేసుకునే విధంగా తెలియపరచాలని సూచించారు .ఏదైనా సమాచారం జిల్లా యంత్రాంగానికి ఫిర్యాదు తెలియజేయాలనుకునే వారి కంట్రోల్ రూం నెంబర్ 1800 42507620కు గానీ,1950కు గాని కాల్‌చేసి తెలియపరచవచ్చని అన్నారు.జిల్లాలోని గోదాములను తనిఖీ చేయాలని పోలీస్ ఖాతాల వివరాలు సమర్పి ంచాలని బ్యాంక్ అధికారిని ఆదేశించారు.శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు.జిల్లాలో 18 ఫ్లయింగ్ టీమ్‌లు రౌండ్ దక్లాక్ పనిచేస్తాయని,సర్వేలైన్స్ టీమ్‌లు,ఇతర టీమ్‌లు నిరంతరంగా ఎన్నికల నిర్వహణ సమయంలో పనిచేస్తాయని పేర్కొన్నారు.ఈ సమావేశంలో కలెక్టర్లు బిఎస్ లత,దివాకర్, ఆర్డీవోలు రాజేశ్వర్ నరసింహమూర్తి,డిఎస్‌పి వెంకటస్వామి,ఎల్‌డిఎం

# ఎన్.ఆర్.ఈ.జి.ఎస్ ద్వారా సాంక్షన్ అయిన పనులను వేగవంతం చేయాలి

**-జిల్లా కలెక్టర్ శశాంక**

**మహబూబాబాద్, అక్టోబర్12, ప్రభాతవార్త**



ఎన్.ఆర్.ఈ.జి.ఎస్ ద్వారా సాంక్షన్ అయిన పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు. గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి జిల్లా ఫారెస్ట్ అధికారి రవికిరణ్‌తో కలసి పనుల పర్యవేక్షణపై టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని 9మండలాలలో ఎన్.ఆర్.ఈ.జి.ఎస్ ద్వారా సాంక్షన్ అయిన పనులను త్వరగా పూర్తిచేయాలని, ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున మండలాలు, గ్రామాల్లో కేవలం సాంక్షన్ అయి పెండింగ్‌లో ఉన్న పనులను మాత్రమే పూర్తిచేయాలన్నారు. ఇంకా ఏమైనా అత్యవసర పనులకు ఎలక్షన్ కమీషన్ వారి ఆదేశాలకు అనుగుణంగా సాంక్షన్ చేసుకొని పనులను పూర్తిచేయడం జరుగుతుందని కావున ప్రస్తుతం ఉన్న పెండింగ్ పనులను పూర్తిచేసుకోవాలన్నారు. పూర్తిచేసిన పనుల నివేదికను రోజువారిగా తెప్పించుకోవాలని డి.ఆర్.డి.ఏ పి.డి.ని ఆదేశించారు. మండలల్లో పనులు జరిగే చోటు రేంజ్ అధికారులు తప్పనిసరిగా ఉండాలని, పనులు త్వరగా జరిగేందుకు రెవెన్యూ అధికారులకు సహకరించాలన్నారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో డిఆర్‌డిఏ పి.డి సన్యాసయ్య, డివిజనల్, రేంజ్ అటవీ అధికారులు, ఎంపిడివోలు తదితరులు పాల్గొన్నారు.

## నాయుడుపంపు సర్కిల్‌లో
# వాహనాల తనిఖీలు

**ఖిలా వరంగల్ అక్టోబర్ 12 ప్రభాతవార్త:**



ఖిలా వరంగల్ మండలం నాయుడు పంపు సర్కిల్ ప్రధాన రహదారి పై మామునూర్ సిఐ క్రాంతి కుమార్ అధ్వర్యంలో పగద్బందీగా వాహనాల తనిఖీ లు చేశారు. ఎన్నికల కోడ్ అమలు రిత్య చట్ట వ్యతిరేక కార్యకలాపాల కు తావు లేకుండ గురువారం రోజున పై అధికారుల ఆదేశాలను సారం మామునూర్ సిఐ క్రాంతి కుమార్ సమక్షంలో ఎస్సై ప్రమోద్ కుమార్, కృష్ణ వేణి లతో కలిసి వరంగల్ ఖమ్మం జాతీయ ప్రధాన రహదారి నాయుడు పెట్రోల్ పంపు సర్కిల్ లో కానిస్టేబుల్ లతో కలిసి వాహనాలను తనికిలు చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల సమీపంలో ఉన్నందున తనిఖీ నిర్వహిస్తున్నామని సిఐ తెలిపారు.

# అభం,శుభం తెలియని మైనర్ బాలికలపై వృద్ధుడి అత్యాచారం

## నిందితుడిని కఠినంగా శిక్షించాలని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

**గొల్లపల్లి,ప్రభాతవార్త :**



అభం,శుభం తెలియని మైనర్ బాలికలు ముగ్గురిపై వృద్ధుడు అత్యాచారం చేసిన ఘటన జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం తిర్మలాపూర్ గ్రామంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.శివరాత్రి ముత్తయ్య అనే 65 ఏండ్ల వృద్ధుడు మైనర్ బాలికలను మూడు నెలలుగా స్కూల్ లేని రోజుల్లో డబ్బులు ఇస్తూ బెదిరిస్తూ తమ ఇంటికి తీసుకువెళుతూ అత్యాచారంకు పాల్పడుతున్నాడు.అందులో ఒక బాలికకు రక్తస్రావం కావడంతో విషయం వెలుగులోకి వచ్చింది.బాలికల తండ్రులు బతుకుదెరువు కోసం బయట దేశం వెళ్లగా,తల్లులు కూలీ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు.పిల్లల కుటుంబ సభ్యులు గొల్లపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసి నిందుతున్ని కఠినంగా శిక్షించాలని అన్నారు.

## భారత చైనా మిత్ర మండలి

# జాతీయ మహాసభలను విజయవంతం చేయాలి

రాష్ట్ర ఈసి మెంబర్ శోభన్‌బాబు

ఎల్కతుర్తి,ప్రభాతవార్త



మండల కేంద్రంలో రాష్ట్ర ఈసి మెంబర్ ఇల్లందుల శోభన్‌బాబుల మాట్లాడుతూ భారత చైనా దేశాల మధ్య అన్ని రంగాలలో సంపూ ర్ణమైన సంబందాలు ఏర్పాటు చేసుకోవాలని విలేకరుల సమావేశంలో అన్నారు.భాతర చైనా దేశాలు అభివృద్ధి చెందుతున్న దేశాలుగా ఉన్నాయని మి త్ర దేశాలలో అవగాహన పెంపోందిం చుకోవడం కోసంహైద రాబాద్‌లో ఈ నెల 14,15న జాతీయ మహా సభలు ఖైరతాబాద లోని ఇనిస్ట్యూట్ ఆప్ ఇంజనీర్స్ భవనంలో నిర్వహిస్తున్నట్లు ఆయన అన్నారు.సమావేశానికి స్వతం త్ర భారతదేశంలో అసువులు బాసిన భగత్‌సింగ్ మేనల్లుడు ప్రో డా,జగన్మోహన్‌తో పాటు రాష్ట్రాల నుండి మేదావులు హాజరవుతున్నట్లు తెలిపారు. మేదా వులు, డాక్టర్లు, ఇంజనీర్లు,లాయర్లు సకాలంలో హాజరు కావాలని ఇల్లందుల శోభన్ బాబు తెలిపారు.

## మూడో సారి ముచ్చటగా సారె కారే పక్కా

ఎంపీటీసీ ఫోరం అధ్యక్షులు కాదారి రాజు



ఎల్కతుర్తి, ప్రభాతవార్త

మండలంలోని వివిధ గ్రామాలో బిఆర్ఎస్ సమన్వయ కమిటీలో ఏర్పాటు చేసిన గ్రామ స్థాయి సమావేశంలో ప్రజలను ఓటర్ల నాడిని తెలుసుకోగా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కాదరి రాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాల్లో ఓటర్లు ఆనందంతో ఉన్నారని ఓటర్ల నాడిని బట్టి మల్లి సారె కారే గెలుపు ఖాయమని కాదారి రాజు అన్నారు.ఈ సందర్భంగా ఓటర్లను ఉద్దేశించి మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గంలో మూడవ సారి ముచ్చటగా లక్ష మెజార్టీతో గెలిపించుకుని అభివృద్ధికి మారు పేరుగా నిలువాలని సంక్షేమ పథకాల్లో కేసీఆర్ గర్వించదగ్గ కాబోయే ఎమ్మెల్యే సతీష్‌కుమార్ అభివృద్ధిలో చాటుదామని అన్నారు.

## గౌతమి పాఠశాలలో బతుకమ్మ సంబరాలు



నెక్కొండ, అక్టోబర్ 12, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని గౌతమి విద్యానికేతన్ పాఠశాలలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు.బాలికలు బతుకమ్మలతో తీరొక్క పూలతో పేర్చి సుందరంగా అలంకరించారు.బతుకమ్మ పాటలతో, కోలాటం ఆటలతో సందడి చేశారు.బతుకమ్మ గొప్పతనాన్ని విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరించారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ మురళీధర్, ప్రిన్సిపాల్ కల్పన, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# దేవాదుల నీటిని విడుదల చేయాలి



కిసాన్‌సెల్ అధ్యక్షులు పెండ్యాల తిరుపతి

ఎల్కతుర్తి,ప్రభాతవార్త

ధర్మసాగర్‌లోని దేవాదుల ప్రాజెక్టు నుండి మండలానికి దేవాదుల నీటిని వెంటనే విడుదల చేయాలని కా ంగ్రెస్ పార్టీ మండల కిసాన్ సెల్ అధ్యక్షులు పెండ్యాల తిరుపతి అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెనాల్ కింద ఉన్న భూములు పరిస్థితి అధ్వానంగా మారిందని పత్తి పంట వేసుకున్న రైతులు నష్టపోయి మొగ్గలురాలే పరిస్థితి అయిందని అన్నారు.తక్షణమే సంబంధిత అధికారులు దేవాదుల నీటిని విడుదల చేయాలని అన్నారు.కార్యక్రమంలో రైతులు కంచర్ల శంకరయ్య,మాటూరిసమ్మయ్య,శ్రీనివాస్,పిల్లి మాదవరావు,తూముల సమ్మయ్య పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యోలా చేయాలి

-ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యం

దుగ్గొండి, అక్టోబర్ 12, ప్రభాతవార్త

ప్రభుత్వ ఆస్పుత్రిలో కాన్పులు అయ్యోలా చేయాలని డాక్టర్ విజయ్ కుమార్ అన్నారు. మండలంలోని కేశవపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం గర్భిణీలకు పరీక్షలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులకు గురి కాకుండా దగ్గరలో ఉన్న ఆసుపత్రిలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. గర్భవతులు పౌష్టిక ఆహారం తీసుకుంటే పిల్లలు ఆరోగ్య వంతంగా జన్మిస్తారన్నారు.గ్రామాల్లో గర్భవతులను నమోదు చేయాలన్నారు.ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు అయితే ఉచితంగా వైద్యం, రావాణా సౌకర్యం, కేసీఆర్ కిట్టు, పారితోషకం మందులు వంపిణీ చేస్తా న్నారు.గర్భిణీ స్త్రీలకు పలు అంశాలపై అవగా హన కల్పించారు.ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ రమాదేవి, నర్సింగ్ అధికారి రజిత, ఏఎన్ఎం రజిత, ఆశాలు పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

## దుగ్గొండిలో బతుకమ్మ వేడుకలు



దుగ్గొండి, అక్టోబర్ 12, ప్రభాతవార్త

మండలంలోని తిమ్మం పేట, మందపల్లి, దుగ్గొండి హైస్కూల్లో విద్యార్థిని విద్యార్థులు బతుకమ్మ వేడుకలు ఘనంగా గురు వారం ముందస్తుగా నిర్వహించారు.విద్యార్థులు తిరొక్క పువ్వులు పేర్చి బతుకమ్మ పాటలు పాడారు.ప్రధానోపాధ్యాయుడు ఎలుగొండ రామ స్వామి, పెం చాల స్వామి, కర్ణకంటి రామూర్తి, లకావత్ సంధ్యారాణి, వీ భద్రయ్య, అజీజ్, అమ్మద్, జనార్ధన్, శ్రీనివాస్, రాజు, మొగిలి పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందిస్తుంది

దుగ్గొండి, అక్టోబర్ 12, ప్రభాతవార్త

క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందిస్తుందని పాఠశాల ప్రదానో పాధ్యాయురాలు భద్రమ్మ అన్నారు.మడలంలోని మల్లంపల్లి హైస్కూల్ విద్యార్థి సుగంధని ఈ నెల 8వ తేదీన శంబునిపేట హైస్కూల్లో జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి ఎస్‌జిఎఫ్ అండర్ 17 సంవత్సరాల్లో బాలికల ఖోఖో పోటీల్లో తెలుపొంది రాష్ట్ర స్థాయి ఖో ఖో పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు.ఈ నెల 13,14,15 తేదీల్లో వనపర్తి జిల్లాలో రాష్ట్ర స్థాయి ఖో ఖో ఆటలు జరుగుతాయన్నారు.ఈ పోటీల్లో పాల్గొంటా రన్నారు. ఆటలతో శారీరక దారుధ్యం పెంపొందిస్తుంద న్నారు.అనంతరం విద్యార్థిని శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో పిఈటి స్వప్న, పాఠశాల చైర్మన్ ముప్పారపు జగదీశ్వర్, ఉపాధ్యాయులు రాధరాణి, కృపాల్, శ్రీనివాస్, దేవేందర్, మహేందర్, రఘునాథన్, కిషన్, సుధాకర్, నాగరాణి, వేణు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన జెడ్పీ ఫ్లోర్ లీడర్

నెక్కొండ, అక్టోబర్ 12, ప్రభాతవార్త



కస్నా తండా గ్రామానికి చెందిన చెన్న పార్వతమ్మ బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా వారి భౌతిక కాయాన్ని జెడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న సందర్శించి నివాళులు అర్పించారు.ఇదే ప్రమాదంలో గాయపడిన చెన్న లక్ష్మి, గారే స్వామి, సదవల్ల రాణి, చెన్న రజిత, నాగమ్మ, శదవల్ల లక్ష్మి, సుభద్రలను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల పార్టీ అధ్యక్షులు సంగనీ సూరయ్య, పిఏసిఎస్ చైర్మన్ మారం రాము, క్లస్టర్ బాధ్యులు రవీందర్ రెడ్డి, కొమ్ము రమేష్ యాదవ్, కశ్నాతండా సర్పంచ్ బానోతు రవి, ఎంపిటిసి బానోతు కవిత గోపి నాయక్, మాజీ ఎంపిటిసి లింగ్యా నాయక్, తేజావత్ స్వాతి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**NATIONAL SEEDS CORPORATION LIMITED**
(A Government of India Undertaking)
"An ISO 9001:2015 & ISO 14001:2015 Company"
REGIONAL OFFICE, 17-11,Tukaram Gate, Lalaguda, Secunderabad-500017.(TG) PH: 040 -27731152, 27730635, Mail ID- rm.secunderabad@indiaseeds.com

**NOTICE INVITING E-TENDER**

National Seeds Corporation Limited, Regional office, Secunderabad invite tenders through e-tendering for purchase of Black Gram T9/PU31/PU1, Bengal Gram JAKI 9218/JG11, Paddy RNR 15048/BPT 5204 and Groundnut K-6 Certified or Truthfully Labelled (TL) seeds from reputed seed producers / suppliers. Tender Document can be downloaded from website https://indiaseeds.enivida.com from 12.10.2023, 13.00 hrs. The Tender fee is Rs.1180 and for further details visits our website www.indiaseeds.com. Tenders without Tender Fee and EMD will be rejected. Last Date for submission of online tender is 27.10.2023 till 14.00 hrs. and the date of opening technical bid is 27.10.2023 at 14.30 hrs. If opening date happens to be holiday, the tender will be opened on next working day. If any changes will be placed only on NSC web-site.

No. 1(23)/Mktg/NSC-HYD/2023-24/
Date: 11.10.2023

Regional Manager
National Seeds Corporation
Secunderabad

# కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలి..

-శ్రీపాద ట్రస్ట్ ఛైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు

మహముత్తారం, అక్టోబర్ 12, ప్రభాతవార్త

రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని శ్రీపాద ట్రస్ట్ ఛైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు అన్నారు. మండలంలో ఈసందర్భ ంగా కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని దిశానిర్దేశం చేశారు. ప్రతి ఒక్క కార్యకర్త కంకణబద్ధుడై ముందుకు సాగాలని అన్నారు. తెలంగాణ ప్రజలు కేసీఆర్ మాటలను నమ్మే పరిస్థితిలో లేరన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరుగ్యారెంటీ పథకాల గురించి గడపగడపకు తిరుగుతూ ప్రజలకు వివరించారు. ఎప్పటికీ పేద ప్రజలకు అండగా నిలిచేదికి కాంగ్రెస్ పార్టీనేనని అన్నారు. ఈకార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు ఐత ప్రకాష్ రెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వొన్న వంశవర్ధన్ రావు, పిసిసి సభ్యుడు బెల్లంకొండ కిష్టయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాపు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పక్కల సడవలి, జడ్పీటీసీ లింగమల్ల శారధ-దుర్గయ్య, ఎంపిపి రత్నం సుబద్ర-సడవలి, ఎస్టీసెల్ మండల అధ్యక్షుడు అనువ వెంకటయ్య, యూత్ అధ్యక్షుడు వంశీ, సర్పంచ్ జాడీ రాజయ్య, ఉపసర్పంచ్ వేముల మధూకర్ గౌడ్, గ్రామశాఖ రాజయ్య, నాయకులు మార్క బాపు, వెంకటేశ్వర్లు, గుంపుల రామయ్య తదితరులు పాల్గొన్నారు.






## ముళ్ల పొదలను తొలగింపజేసిన సర్పంచ్

మహముత్తారం, అక్టోబర్ 12, ప్రభాతవార్త



మండలంలోని ములుగుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో విద్యుత్ పోల్లకు పారిన ముళ్ల పొదలను గురువారం ములుగుపల్లి సర్పంచ్ దూలం మల్లయ్య గౌడ్ తొలగింపజేశారు. జేసిబి మిషన్ సహాయంతో ఎవరికి ఇబ్బందులు తలెత్తకుండా తొలగిం చారు. ఈకార్యక్రమంలో పంచా యతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు



మహముత్తారం, అక్టోబర్ 12, ప్రభాతవార్త

మహముత్తారం తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సును నిర్వహించారు. మేనేజర్ సంతోష్ కుమార్ మాట్లాడారు. ప్రతి ఒక్క బ్యాంకు ఖాతాదారులు అకౌంట్ ఓపెన్ చేసి పిఎంజేజెబివై, పిఎంఎస్‌బివై ఏపివై ఇన్సు రెన్స్ చేసుకోవాలని తెలిపారు. గ్రామీణ బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ రోహన్ మాట్లాడుతూ..రుణమాఫీ వచ్చిన, రాని ప్రతి ఒక్క రైతు వడ్డీ బ్యాంకుకు వచ్చి సకాలంలో రిన్యూల్ చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో మహముత్తారం మేనేజర్ సంతోష్ కుమార్, ఫీల్డ్ ఆఫీసర్ రోహన్, అసిస్టెంట్ మేనేజర్ సాయి, బ్యాంకు సిబ్బంది రాజు, బ్యాంకు మిత్ర తిరుపతి, కళ్యాణి, నాయకులు నరేష్, మహిళలు, గ్రామ ప్రజలు, కళా బృందం వారి ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు.

## శ్రీహర్షిత డిగ్రీలో ముందస్తు బతుకమ్మ సంబరాలు



కాటారం, అక్టోబర్ 12, ప్రభాతవార్త

కాటారం మండలకేంద్రంలోని శ్రీహర్షిత డిగ్రీ కళశాలలో గురువారం ముందస్తు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. సాంప్రదామా బద్ధంగా అందంగా రంగు రంగుల పూలతో బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో అలరించారు. ఈకార్యక్రమంలో కళశాల ప్రిన్సిపాల్ మచ్చ శ్రీనివాస్, డైరెక్టర్ లట్ట వెంకటేష్, లెక్చరర్లు బొంతల సంతోష్, దాకాని లక్ష్మణ్, ఎన్.లక్ష్మిరాజం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్ఎంఎంఎస్ పుస్తకాల పంపిణీ



కాటారం, అక్టోబర్ 12, ప్రభాతవార్త

కాటారం మండలకేంద్రంలో ఎన్ఎంఎంఎస్ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న జడ్పీహెచ్ఎస్ కాటారం పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు యూత్ ఫర్ ట్రస్ట్ సేవా వారు పుస్తకాలను విరాళంగా గురువారం అందజేశారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పేద విద్యార్థులకు విద్యాదానం మహాదానంగా భావించి భవిష్యత్తులో వారు ఇలాంటి కార్యక్రమాలను మరెన్నో చేపట్టాలని ఆకాంక్షించారు.

## సాంప్రదాయబద్ధంగా ముందస్తు బతుకమ్మ సంబరాలు



కాటారం, అక్టోబర్ 12, ప్రభాతవార్త

కాటారం మండలకేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలో గురువారం ముందస్తు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. తీరొక్క పూలను బుతకమ్మగా అందంగా ఒపోక చేరి బతుకమ్మ పండగ సంబరాలను ముందస్తుగా పాఠశాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ, దసరా పండుగ సెలవులు ఇచ్చే ముందు రోజు విద్యార్థుల్లో సాంప్రదాయం అలవర్చే విధంగా విద్యార్థులు బతుకమ్మ ఆటపాటలు ఆడి సంబరాలు జరుపుకున్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## గీత కార్మికుడికి గాయాలు

పరకాల,ప్రభాతవార్త



ఈత చెట్టుపై నుండి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన గురువారం సాయంత్రం పరకాల పట్టణంలో చోటుచేసు కుంది. తోటి గీత కార్మికులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణానికి చెందిన మార్క సంపత్‌గౌడ్ గురువారం సాయంత్రం ఈత చెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా కాలు జారి కిందపడ పోయాడు. దీంతో ఆయన కాలు చెయ్యి విరగడంతో పాటు తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న గీత కార్మికులు పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి ప్రథమి చికిత్స నిర్వహించి మెరుగైన వైద్యం కోసం హన్మకొండకు తరలించినట్లు తెలిపారు.

## చైతన్య మోడల్ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు



పరకాల,ప్రభాతవార్త

పట్టణంలోని చైతన్య మోడల్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ నేతాని శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ పండుగలు మత సామరస్యానికి ప్రతీకలని ఐక్యతకు నిదర్శనమని అన్నారు. సహజ సిద్ధంగా దొరికే రంగురంగుల పూలతో బతుకమ్మ ను నిర్వహిస్తారని అన్నారు. అనంతరం బతుకమ్మ పండుగ విశిష్టతపై విద్యార్థులకు పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాకారిణి పద్మజ హాజరై బహు మతులు అందించారు. పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులు, మహిళా ఉపాధ్యాయులు పాల్గొని రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి ఆటపాటలతో అలరింప చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గిరిజన విద్యార్థులు క్రీడల్లో నైపుణ్యం పెంపొందించుకోవాలి

కొత్తగూడ అక్టోబర్ 12 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో గురువారం గంగారం, గార్ల, బయ్యారం, కొత్తగూడ, గూడూరు మండలాల 14, 17 సంవత్సరాల విద్యార్థులకు కబడ్డీ, వాలీబాల్, ఖో ఖో, చెస్ డివిజన్ స్థాయి క్రీడల ను ఆర్గనైజింగ్ సెక్రెటరి పిడి సిహెచ్. కొమ్మాలు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ క్రీడలకు ముఖ్య అతిథిగా డీటీడీఓ మంకిడి ఎర్రయ్య చేతుల మీదుగా క్రీడలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వీరులాల్, ఏటిడబ్ల్యూఓ ప్రభాకర్, పీజీ హెచ్ఎం దేవదాసు, సోమన్న, సారంగపాణి, పిడి పద్మ, వాల్య, వెంకన్న, రమేష్, లక్ష్మి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.




# ప్రకృతి పూజించే పండుగ బతుకమ్మ

మార్క సత్యనారాయణగౌడ్
పరకాల,ప్రభాతవార్త

తెలంగాణ సాంస్కృతిక వారసత్వాని న్ని ప్రపంచానికి చాటి చెప్పే పండుగగా బతుకమ్మ పండుగ నిలుస్తుందని శారద విద్యా లయ ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ మార్కసత్యనారాయణగౌడ్ అన్నారు.గురువారం పరకాల పట్టణంలోని శారద విద్యాలయ పాఠశాలలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు.ఆట పాటలతో విద్యార్థి నిలు హోరెత్తించారు.శనివారం అమావాస్యతో బతుకమ్మ ఉత్సవాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఇలా బాలికలు అందరూ కలిసి సామూహికంగా తమ పాఠశాలలో సంబరాన్ని ఆనందోత్సాహాలతో జరిపారు.ఈ కార్యక్రమంకు విద్యార్థినులు,మహిళా ఉపాధ్యాయులు వివిధ రకాల పుష్పాలతో బతుకమ్మలను సర్వాం గ సుందరంగాఅలంకరించి గౌరమ్మకు ప్రత్యేక పూజలు చేశారు.బతుకమ్మ ఉత్సవాలలో విద్యార్థులు ఉపాధ్యాయులు కలిసి బతుకమ్మ ఆడారు.బతుకమ్మలను పేర్చి అందంగా విద్యార్థులు అలంకరించారు.విద్యార్థులతో పాటు ఉపాధ్యాయురాళ్లు సైతం ఈ బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రిన్సి పాల్ మాట్లాడుతూ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని తెలిపారు.



ప్రపంచంలో ఏ పండుగలలో ప్రకృతిని పూజించ రని ప్రకృతిని పూలను ఆరాధిస్తూ కొలిచే పండుగ బతుకమ్మ పండుగ అని అది కేవలం తెలంగాణ జాతికే సొంతమని పేర్కొన్నారు.బతుకమ్మ పండుగ తొమ్మిది రోజుల పాటు కులమతాలకు అతీతంగా మహిళలంతా ఏకమై భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటుకోవడం బతుకమ్మ పండగ ప్రత్యేకత అని అన్నారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## అర్హులైన జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్‌లు కేటాయించాలి



రాయపర్తి, అక్టోబర్ 12, ప్రభాతవార్త

అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులు అందరికి డబుల్ బెడ్ రూమ్ పథకంలో భాగంగా ఇల్లు కేటాయింపు జరిపించాలని వర్ధన్నపేట వర్కింగ్ జర్నలిస్టులు జిల్లా పరిపాలనాధికారికి మెమోరాండం సమర్పించారు. గురువారం హన్మకొండలోని వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా పరిపాలనాధికారి శ్రీకాంత్‌ను వర్ధన్నపేట వర్కింగ్ జర్నలిస్టులు కలిసి వారిపై చూపుతునన్న వివక్షను తెలిపారు.ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ స్థానిక శాసన సభ్యులు అరూరి రమేష్ కొంత మంది జర్నలిస్టులకు మాత్రమే డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించే విధంగా తీసుకున్న ఏకపక్ష నిర్ణయం సరైందని కాదని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు శ్రీరాం రమేష్, ఆత్మకూరి రాధాకృష్ణ, మహ్మద్ అజీజుద్దీన్ అలువాల భిక్షపతి పాల్గొన్నారు.

## నేటి నుంచి జోనల్ స్థాయి క్రీడా పోటీలు



రాయపర్తి, అక్టోబర్ 12, ప్రభాతవార్త

కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 9వ జోనల్ స్థాయి క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ ఉమామహేశ్వర్ తెలిపారు.గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వరంగల్ హనుమకొండ మహబూబాబాద్ జిల్లాల పరిధిలోని 14 పాఠశాలల విద్యార్థులు పాల్గొంటున్నట్లు తెలిపారు.ఒక్కొక్క పాఠశాల నుండి 80 మంది బాలికలు మొత్తంగా సుమారు 1200 మంది బాలికలు వివిధ క్రీడలలో పాల్గొంటున్నారని అన్నారు.వీరిని మూడు విభాగాలుగా అండర్ 14 అండర్ 17 అండర్ 19 వారికి వాలీబాల్, బ్యాడ్మింటన్, కబడ్డీ, హ్యాండ్ బాల్, కోకో, టెన్నిస్, కాయిట్ క్యారం మొత్తం 8 క్రీడలలో పోటీలు నిర్వహించబడుతాయని అన్నారు.విద్యార్థులు పోటీలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ దేవి సునీల ప్రభ, డాక్టర్ వెంకటేశ్వర్లు, దేవి ప్రసాద్, నజియా, ప్రభావతి, కళమ్మ, హేమ తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ నిరంకుశ పాలనను అంతమొందించాలి

-బిజెపి జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీధర్



రాయపర్తి, అక్టోబర్ 12, ప్రభాతవార్త

కేసీఆర్ నిరంకుశ పాలనను అంతమొందించాలంటే భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావాలని వరంగల్ బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ అన్నారు.గురువారం మండల కేంద్రంలో బిజెపి జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ర శ్రీనివాస్ రెడ్డి తలపెట్టిన ఇంటింటికి బిజెపి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పాలకుర్తిలో బిజెపి జెండా ఎగురవేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాలని కోరారు.నీళ్లు, నిధులు, నియామాల పేరుతో ఏర్పడిన తెలంగాణ నేడు అప్పుల తెలంగాణగా మిగిలిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ వరంగల్ జిల్లా మాజీ అధ్యక్షుడు ఎడ్ల అశోక్ రెడ్డి, కన్వీనర్ శ్రీమాన్, కో కన్వీనర్ కోటేశ్వర్, మండల అధ్యక్షుడు వడ్లకొండ వేణు, నూనె అనిల్, ఎనగందుల శ్రవణ్, రాపాక ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ



పరకాల,ప్రభాతవార్త

పరకాల మున్సిపల్ విలీన సీతారాంపురం గ్రామంలో బిజెపి సీనియర్ కార్యకర్త నల్లెళ్ల రాజు బుధవారం గుండెపోటుతో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని గురువారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ సిరంగి స తోష్ కుమార్ బిజెపి నేతలతో కలిసి కుటు ంబ సభ్యులను పరామర్శించారు.కుటుంబ సభ్యులతో మాట్లాడి ఓదార్చారు.అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా సంతోష్ కుమార్ మాట్లాడుతూ నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి బిజెపి పార్టీలో పని చేస్తూ పార్టీ బలోపేతానికి ఎనలేని కృషి చేశారని కొనియాడారు.అలాంటి వ్యక్తి మృతి చెందడంతో పార్టీకి తీరని లోటని తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.మాజీ మున్సిపల్ చైర్మన్ మార్త రాజ భద్రయ్య,ప్రధాన కార్యదర్శి గాజుల నిరంజన్,కుక్కల విజయ్,నాయకులు జనగాం శ్రీధర్,గునిగంటి రఘుపతి ఉన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగం సాధించిన పూర్వ విద్యార్థులకు సన్మానం



పర్వతగిరి, అక్టోబర్ 12, ప్రభాతవార్త

ఆర్‌డిఎఫ్ వనిత అమృత పాయ్ జూనియర్ కళాశాలలో విద్యాభ్యాసం పూర్తి చేసి ప్రభుత్వ ఉద్యోగం సాధించిన విద్యార్థిని విద్యార్థులకు కళా శాల యాజమాన్యం మరి యు అధ్యాపక బృందం వారికి సన్మానం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ అధ్యక్షతన వహించి విద్యార్థిని విద్యార్థులు వీరిని చూసి స్ఫూర్తిని పొందవలసిందిగా కోరారు.అదే విధంగా సన్మాన గ్రహీతలు తమ విద్యాభ్యాసం అయిపోయిన తరువాత ఎలాంటి ఒడిదుడుకుల ఎదుర్కొన్నారో మరియు ఈ ఉద్యోగం సాధించటానికి పడిన కష్టాన్ని తెలుపుతూ విద్యార్థిని విద్యార్థులకు మీరు కూడా ఒక లక్ష్యాన్ని ఎన్నుకొని ప్రభుత్వ ఉద్యోగం సాధించి మన తల్లిదండ్రులకి మన కళాశాలకి మన ఊరికి పేరు ప్రఖ్యాతలు తేవాలని తెలిపారు.ఈ సన్మాన కార్యక్రమంలో విద్యార్థులు అధ్యాపకులు, సన్మాన గ్రహీతందరిని అభినందించారు.

## పిఆర్‌టియు ప్రధాన కార్యదర్శికి ఘన సన్మానం



పర్వతగిరి, అక్టోబర్ 12, ప్రభాతవార్త

గోపనపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జంపాల లింగమూర్తి అధ్య క్షతన ఉన్నత పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయులు మహ్మద్ అబ్దుల్ గఫార్ పిఆర్‌టియు వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ప్రధానో పాధ్యాయులు లింగ మూర్తి మాట్లాడుతూ సమాజ నిర్మాణం లో,అభివృద్ధిలో ఉపాధ్యాయులది నిర్మాణాత్మక పాత్ర అని అలాంటి ఉపాధ్యాయుల సమస్యల పట్ల సంపూర్ణ అవగాహన కలిగివున్న అబ్దుల్ గఫార్ పిఆర్‌టియు వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియామకమవడం హర్షణీయమని తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లింగమూర్తి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పూర్ణచందర్ రావు, నాసం శ్రీనివాస్, వాసవి, అబ్దుల్ గఫర్, గోనెల రమేష్, ఫరీద, శ్రీధర్, సదా నందం, దామోదర్, ప్రణయ్ కుమార్, కరుణాకర్, ఉపేంద్ర, సరిత తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి జోనల్ క్రీడలు ప్రారంభం

పర్వతగిరి, అక్టోబర్ 12, ప్రభాతవార్త

నేటి నుంచి మూడు రోజులపాటు టిటిడబ్ల్యుయుఆర్‌జెసి(జి) పర్వతగిరిలో నిర్వహించు 7వ జోనల్ స్థాయి క్రీడ పోటీలను నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువులతో పాటు క్రీడల్లో రాణించడం వల్ల ఉజ్వల భవిష్యత్తును సాధించవచ్చునని అన్నారు.ఇట్టి క్రీడ పోటీలకు ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.

# నర్సంపేట నియోజకవర్గ ప్రజలే నా కుటుంబం : దొంతి

**నర్సంపేట, అక్టోబర్ 12, ప్రభాతవార్త**

నర్సంపేట నియోజకవర్గ ప్రజలే నా కుటుంబం అని మాజీ శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి అన్నారు.గురువారం నర్సంపేట 22వ డివిజన్‌కు చెందిన బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటి వీర ప్రకాష్ మరియు నర్సంపేట పట్టణ బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు నక్కినబోయిన అమల పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు.పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి దొంతి మాధవ రెడ్డి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన వారిని ఉద్దేశించి మాట్లాడుతూ నేను ప్రజల మనిషిని ప్రజల కష్టాలు తెలిసిన వ్యక్తిని టూరిస్టులు వస్తుంటారు పోతుంటారు.కానీ నేను లోకల్ నన్ను ఓడించడానికి బిఆర్ఎస్ బిజెపి నాయకులు డబ్బు సంచులతో వస్తున్నారు.నేను మిమ్మల్ని నమ్ముకున్న .వాళ్లు డబ్బులను నమ్ముకున్నారు.నేను గెలిస్తే ప్రజలు గెలిచినట్లు వాళ్ళు గెలిస్తే డబ్బు గెలిచినట్లు అని అన్నారు.ఒక్కసారి ఆలోచన చెయ్యండి ఓట్లు ఉన్నాయని మన ఇండ్లలకు వచ్చే వాళ్లు గడిచిన 10 యేండ్లుగా ఎప్పుడైనా కనపడ్డారా ఒక్కసారి ఆలోచన చేయ్యండిఅన్నారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే చేయబోయేటువంటి 6 గ్యారెంటీ స్కీములను ప్రజలకు వివరించి వారికి కరపత్రాలను అందజేశారు.సోనియా గాంధీ ప్రవేశ పెట్టిన 6 గ్యారెంటీలు మహాలక్ష్మి మహిళలకు ప్రతి నెల రూ.2500,రూ.500లకే గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం,రైతు భరోసా ప్రతి ఏటా రైతులకు కౌలు రైతులకు ఏకరానికి రూ.15 వేలు, వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు, వరి పంటకు రూ.500 బోనస్, గృహ జ్యోతి ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్,ఇందిరమ్మ ఇండ్లు, ఇల్లు లేని వారికి ఇంటి స్థలం మరియు 5 లక్షలు, ఉద్యమకారులకు 2500 గజాల ఇళ్ల స్థలం,



యువ వికాసం విద్యార్థులకు 5 లక్షల విద్యా భరోసా కార్డు, ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్, చేయూత 4000 నెలవారి పింఛన్, 10 లక్షల రాజీవ్ ఆరోగ్య శ్రీ భీమా, రైతులకు 2 లక్షల రుణమాఫీ, నిరుద్యోగులకు ప్రతి నెల 4 నిరుద్యోగ బృతి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఈ పథకాలు అమలు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్‌యుఐ నాయకులు, మహిళలు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# అవకతవకలకు పాల్పడిన ఇంజనీరింగ్ అధికారులపై చర్యలు తీసుకోవాలి

**నర్సంపేట, అక్టోబర్ 12, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతాలలోని ఇంజనీరింగ్ వ్యవస్థలో అవకతవకలకు పాల్పడిన ఇంజనీరింగ్ అధికారులను గుర్తించి చర్యలు తీసుకోవాలని ఎబిఎస్ఎఫ్ జిల్లా నాయకుడు బోట్ల నరేష్ అన్నారు.గురువారం అయన విలేకరులతో మాట్లాడుతూ అవినీతికి ప్రదాన కారణాలు,ఇంచార్జి వ్యవస్థతో ఎప్పుడు పోస్ట్ ఉంటాడో పోతాడో తెలియదు కాబట్టి విచ్చలవిడిగా అవినీతి,చాలా సంవ్సరాలుగా ఒకే దగ్గర ఉద్యోగం చేయడంలో తీవ్రమైన అవినీతికి అవకాశం,టెక్నాలజీతో ఇంజనీరింగ్ అధికారులకు శిక్షణా కార్యక్రమాలతో పటిష్ట పరచాలి.ఎంతో మంది ఇంజనీరింగ్ అధికారులకి ఎస్టిమేట్స్ చేయడం ఇప్పటికీ రాదు.బయట కంప్యూటర్



సెంటర్‌లోని వారి మీద ఆధారంతో తప్పుడు ఎస్టిమేట్‌తో ప్రభుత్వ ఖజానాకు నష్టం. ఇంజనీర్లకు ఎస్టిమేట్స్ మరియు కంప్యూటర్ వర్క్స్ మీద పర్ఫమేన్స్ టెస్ట్‌లు పెట్టి అర్హులను మాత్రమే కొనసాగించాలి.ఈ ఇంజనీరింగ్ వ్యవస్థలో అక్రమ పదోన్నతులపై మరియు వారి విద్య అర్హతలను వారి అసలు పోస్ట్ అనేది సీబీసీఐడీ చేత విచారణ చేపించాలి.దీర్ఘకాలికంగా అదే ప్రదేశంలో పని చేస్తున్న అధికారులను మార్చాలి.ఇంచార్జి అధికారుల పనితీరుపై నిఘా పెంచాలి.తప్పుడు నివేదికలతో ఉన్నతాధికారులను మిస్ గైడ్ చేస్తూ విచ్చలవిడిగా అవినీతి చేస్తున్న ఇంజనీరింగ్ అధికారుల ఆస్తులపై విజిలెన్స్ అధికారులు చేత విచారణ జరుపాలి.స్థానికంగా విధులు నిర్వహించని ఇంజనీరింగ్ అధికారులపై చర్యలు తీసుకోవాలి.ఈ మధ్య జరిగిన ఏసీబీ దాడులపై విచారణ అధికారులను నియమించి అవినీతి ఆధారంగా విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి.ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటం

-మండల పార్టీ అధ్యక్షుడు గోపాల్ నాయక్



**చెన్నారావుపేట, అక్టోబర్ 12, ప్రభాతవార్త**

విద్యార్థుల జీవితాలతో బిఆర్ఎస్ ప్రభుత్వం చెలగాటం ఆడుతుందని కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ అన్నారు. మండలంలోని తిమ్మరాయిని పహాడ్ గ్రామంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు జయరాజ్,క్లస్టర్ బాద్యులు జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రదాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్ ఆధ్వర్యంలో గురువారం గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహించారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న గోపాల్ నాయక్ మాట్లాడుతూ కొన్ని లక్షల మంది విద్యార్థుల భవిష్యత్‌ని అంధకారంలో నెట్టిన ఘనుడు కేసీఆర్ అని నిరుద్యోగులకు నోటిఫికేషన్లు ఇవ్వకుండా ఇచ్చిన నోటిఫికేషన్లకి సరిగ్గా పరీక్షా నిర్వహించలేని అసమర్థుడు కేసీఆర్ అని మండిపడ్డారు.విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితికి కారణము కేసీఆర్ అని విద్యార్థులు ఉసురు కేసీఆర్‌కి తగులుతుందని అన్నారు.ఇటీవల తుక్కుగూడ వేదికగా కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ ప్రకటించిన 6 గ్యారెంటీ పథకాలను ఇంటింటికి ప్రచారం చేశారు.ఈ సందర్భంగా గోపాల్ నాయక్ మాట్లాడుతూ కల్లిబొల్లి మాటలు చెప్పి తప్పించుకు తిరిగే బిఆర్ఎస్ నాయకులకు బుద్ధి చెప్పాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య, మండల ఉపాధ్యక్షులు నన్నెబోయిన రమేష్ యాదవ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దేన రమేష్, ఎంపీటీసీ జిల్లా మహిళా కాంగ్రెస్ కార్యదర్శి రమ భాయి మైబు సింగ్ రాథోడ్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు అమీరొద్దిన్, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు భూక్య భాస్కర్, మండల నాయకులు భూక్య మోహన్ నాయక్, యువ జన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్, నాయకులు ఇలాసరపు సురేష్, నవీన్, పాపారావు, బాలజోజి, దేవే గాణం, జారినీస్, హుజుర్, నయీమ్, వకీల్ సాబ్, పాషా, చౌరీ రాజు, శోభ, బాలయ్య, దాసరి కిషోర్, రషీద్, నిజాం, మంద విజయ్, మంద నరేష్ పాల్గొన్నారు.

## పాఠశాలలో బతుకమ్మ వేడుకలు



**నర్సంపేట, అక్టోబర్ 12, ప్రభాతవార్త**

మండలంలోని కమ్మపల్లి ప్రాథమిక పాఠశాలలో గురువారం విద్యార్థులు,ఉపాధ్యాయులు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు.నేటి నుండి పాఠశాలలకు దసరా సెలవులను ప్రభుత్వం ప్రకటిండంతో ముందస్తుగా బతుకమ్మ వేడుకలను జరుపుకున్నారు. బతుకమ్మలు పేర్చి పాటలను పాడుతూ వేడుకలు జరిపారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం సర్దార్, ఉపాధ్యాయులు లకపతి వసంతరాణి, అంగన్ వాడీ టీచర్ లలిత, సాంబలక్ష్మి, రమ, విద్యార్థులు పాల్గొన్నారు.

## అభినందన సభకు ముదిరాజులు తరలి రావాలి

**చెన్నారావుపేట, అక్టోబర్ 12, ప్రభాతవార్త**

నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేసిన పొననం మొగిలి ముదిరాజ్ అభినందన సభకు ముదిరాజ్ కుస్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ చెన్నారావుపేట మండల అధ్యక్షుడు హంస విజయరామరాజు ముదిరాజ్ అన్నారు.గురువారం ఆయన మాట్లాడుతూ జిల్లాలో అత్యంత ప్రతిష్టాత్మకమైన నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ముదిరాజ్ ముద్దుబిడ్డ అయినా మొగిలిని ఎంపిక చేయడం పట్ల యావత్ ముదిరాజ్‌ల తరపున ఆనందం వ్యక్తం చేస్తున్నామని అన్నారు.ఈ మేరకు నేడు నర్సంపేట మండలం మాదన్నపేట రోడ్డు ముదిరాజ్ సంఘం స్థలం పెద్దమ్మ గుడి ప్రాంగణంలో ముదిరాజ్ మహాసభ డివిజన్ అధ్యక్షుడు జినుకుల కొమ్మాలు ఆధ్వర్యంలో సభను ఏర్పాటు చేయడం జరిగిందని,ఇట్టి సభకు ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ ముదిరాజ్, నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి వస్తున్నందున సభను విజయవంతం చేయాలన్నారు.

# నర్సంపేట వార్త

## బాలాజీ టెక్నోస్కూల్‌లో మినీ బతుకమ్మ దసరా సంబరాలు



**నర్సంపేట, అక్టోబర్ 12, ప్రభాతవార్త**

బాలాజీ టెక్నోస్కూల్‌లో మినీ బతుకమ్మ దసరా సంబరాలు ఘనంగా నిర్వహించారు.ప్రకృతిని గౌరవించి రంగురంగుల పూలను బతుకమ్మగా పేర్చి బతుకు యొక్క ఔన్యత్యాన్ని తెలియజేప్పే పండుగ ఈ బతుకమ్మ అని తెలంగాణ ఆత్మగౌరవాన్ని నిలిపిన ఈ పండుగ గొప్పతనాన్ని విద్యార్థినీ విద్యార్థులకు తెలియచెప్పడమే మినీ బతుకమ్మ సంబరాల ఉద్దేశ్యమని బాలాజీ విద్యా సంస్థల అధినేత డా.ఎ.రాజేంద్రప్రసాద్ రెడ్డి అన్నారు.లక్నెపల్లి శివారులోని బాలాజీ టెక్నోస్కూల్‌లో గురువారం ఉదయం 9గం.లకు ఏర్పాటు చేసిన మినీ బతుకమ్మ సంబరాల కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ వారు మాట్లాడారు.బాలాజీ విద్యా సంస్థల కోశాధికారి డా.ఎ.వనజ మాట్లాడుతూ ఎంత కష్టసుఖాలు అనుభవించిన ఈ బతుకమ్మ పండుగ రోజు తమ ఆడ బిడ్డలను తప్పక తీసుకువచ్చి ఘనంగా జరిపే పండుగ ఈ బతుకమ్మ పండుగ అని కొనియాడారు.విద్యార్థినులు అందంగా పేర్చిన బతుకమ్మలను తీసుకురాగా సంతోషంగా వాటి చుట్టూ తిరుగుతూ ఆడుతూ పాటలు పాడారు.అనంతరం ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ సంప్రదాయ దుస్తులు ధరించి వారు పాటలు పాడుతూ లయబద్ధంగా అభినయిస్తూ తిరగడం కన్నుల పండుగగా ఉందన్నారు.ఉత్తమంగా ఉన్న బతుకమ్మలకు సబ్ జూనియర్స్,సీనియర్స్ వారిగా డా.ఎ.రాజేంద్రప్రసాద్ బహుమతులు ప్రదానం చేశారు.అనంతరం చేసిన రావాణాసుర వధ కార్యక్రమంలో పాల్గొని దానికి నిప్పంటించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఉప్పరపల్లి పాఠశాలలో బతుకమ్మ వేడుకలు



**చెన్నారావుపేట, అక్టోబర్ 12, ప్రభాతవార్త**

మండలంలోని ఉప్పరపల్లి ఉన్నత పాఠశాలలో బతుకమ్మ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు రకరకాల పూలను తెచ్చి బతుకమ్మలను అందంగా అలంకరించి నృత్యాలు చేస్తూ సందడి చేశారు.బతుకమ్మ పాటలు పాడుతూ,కోలాటం ఆడారు.ఈ సందర్భంగా బతుకమ్మ పండుగ ఆవశ్యకతను గూర్చి విద్యార్థులకు వివరించారు.ఉత్తమ బతుకమ్మలకు బహుమతి ప్రధానం చేశారు.అనంతరం రావణువధ కార్యక్రమాన్ని నిర్వహించారు.7వ తరగతి విద్యార్థులు 10తలల రావణాసురుని తయారు చేసి బాణాసంచా కాల్చారు.బతుకమ్మ ఉత్సవాలలో హెచ్ఎం జయతో పాటు ఉపాధ్యాయులు సునీత, వి.మమత, సిహెచ్ మాధవి, కె.మాధవి, క్రాఫ్ట్ టీచర్ ఇందిర, సంతోష్ కుమార్, శశిధర్, బాలాజీ రావు, ఉదయ్ కుమార్, సుందర్, మురళీ, పిఈటి రవీందర్, మోహన్ రావు, కృష్ణ, జాహేద్ పాల్గొన్నారు.అలాగే చెన్నారావుపేట సిద్ధార్థ గురుకుల విద్యాలయంలో ముందస్తుగా బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి.

# మంగపేట మండలంలో విజృంభిస్తున్న డెంగ్యూ

**ప్రతీ ఇంటిలో విష, డెంగ్యూ జ్వరాలే**

**వైద్యశాలలకు పరుగులు తీస్తున్న ప్రజలు**

**పిట్టల్లా రాలుతున్న మండల ప్రజలు**

**నామమాత్రంగానే మెడికల్ క్యాంపులు**



**మంగపేట అక్టోబర్12, ప్రభాతవార్త**

మంగపేట మండలంలో డెంగ్యూ, విషజ్వరాలు విజృంభిస్తున్నాయి. మండలంలో ప్రతీ గ్రామంలో జ్వరంతో బాధపడుతున్నవారే దర్శనమిస్తున్నారు. గ్రామాల్లో పారిశుధ్యం పడకేసింది, దోమలు విజృంభిస్తుండటంతో ప్రజలు జ్వరాల బారిన పడుతున్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ వేద్యశాలలకు పరుగులు తీస్తున్నారు. గ్రామాల్లో ఉచిత వైద్యశిభిరాలు నిర్వహిస్తున్నా అవి నామమాత్రమే అంటున్నారు. నిత్యం ఎదో ఒక గ్రామంలో జ్వరంతో బాధపడుతూ మృత్యువాత పడుతున్నారు. గ్రామాలల్లో వైద్యశిభిరాలు నిర్వహిస్తున్నా పెద్దగా ఉపయోగం ఉండటం లేదని మండల ప్రజలు పేర్కొంటున్నారు. గ్రామాల్లో పారిశుద్య లోపం కనిపిస్తుందని, దోమలు ఎక్కుగా ఉంటున్నాయని, ఎక్కడ చూసినా చెత్తకుప్పలే కనిపిస్తున్నాయి.

ప్రతీ సంవత్సరం మంగపేట మండలంలో వర్షాకాలం ప్రారంభం కావడంతో సీజనల్ వ్యాధులు మొదలు కావడంతో ప్రజలు బెంభేలు ఎత్తాల్సి ందే మండల ప్రజలు జ్వరాల బారినపడి మృత్యువాత పడటం పరిపాటిగా మారింది. వైద్యులు మంగపేట మండలంలో ప్రత్యేక దృష్టి సారించాల్సి ఉండగా దానిని పట్టించు కోవడం లేదని నామమాత్రంగా వైద్య శిభిరాలు ఏర్పాటు చేస్తున్నారు. ప్రతీ సంవత్సరం ఇదే పరిస్థితి ఉండగా అధికారులు ఎందుకు మంగపేట మండలంపై ప్రత్యేక దృష్టి సారించడం లేదని మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే మండలంలో డెంగ్యూ, విషజ్వరం, మలేరియా, వైరల్ ఫివర్స్ తో పదుల సంఖ్యలో మృత్యువాత పడ్డారు. మంగపేట మండలంలోని జ్వరంతో మృతి చెందని గ్రామం లేదనే చెప్పాలి. ములుగు జిల్లాలోని మారుమూల గ్రామమైన మంగపేట మండలంలో ఉన్న వైధ్యశాలల్లో వైద్యాధికారులు, సిబ్బంది, వ్యాధి నిర్ధారణ పరికరాలు, ల్యాబ్‌లు, వసతులు ఉన్నాయా లేదా అంటే అక్కడి పరిస్థితులే సమాధానం చెప్పాలి. ఈమధ్య జిల్లా వైద్యాధికారి అప్పయ్య సైతం ప్రత్యేక దృష్టి సారి ంచి వైద్యశాలల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నారు. వైద్యశిభిరాలను సందర్శిస్తున్నారు. అయినా ఫలితాలు సానుకూలంగా కనిపించడం లేదు. జ్వరాలు తగ్గడం లేదు విపరీతంగా పెరుగుతున్నాయి. అనేక మంది మృతి చెందుతున్నారు. జిల్లా స్థాయిలో వైద్యాధికారులు మంగపేట మండలంలో ప్రత్యేక వైద్యశిభిరాలు ఏర్పాటు చేయాలని అదే విధంగా ప్రతీ వైద్యశాలలో రోగ నిర్ధారణ, యంత్రాలు, పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ వైద్యశాలల్లో అనిన రకాల వ్యాధులకు మందులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# మున్నూరు కాపు హక్కులను బిఆర్ఎస్ మేనిఫెస్టోలో చేర్చాలి

**మున్నూరు కాపు రాష్ట్ర అధ్యక్షులు**

**కొండా దేవయ్యపటేల్**



**సంగెం,ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపుల న్యాయమైన హక్కులను బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోలో చేర్చాలని తెలంగాణ రాష్ట్ర మునూ న్నరు కాపు సంఘ రాష్ట్ర అధ్యక్షులు కొండాదేవయ్యపటేల్ వినతిప త్రం ద్వారా మంత్రి కేటీఆర్‌ను కోరారు.రాష్ట్ర మున్నూరు కాపు అపెక్స్ కమిటీ చైర్మన్,బిసి సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్,రాష్ట్ర మునూరు కాపు అద్యక్షులు,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రతో కలిసి కొండా దేవయ్య గురువారం రోజున ప్రగతి భవనంలో రాష్ట్ర ఐటీ,పురపాలక మంత్రి కేటీఆర్‌నుకలిసి న్యాయమైన హక్కుల,డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మంత్రికి అందజేశారు.ఈ సందర్బంగా దేవయ్యపటేల్ మునూ న్నరు కాపుల స్దితిగతులపై వివరిస్తూ తెలగాణ రాష్ట్రంలో 50లక్షల మంది మున్నూరు వారు ఉన్నారని బలమైన సామాజిక వర్గంగా 24శాతం ఓటింగ్ ఉన్నారని కాపుల జీవనాదారం వ్యవసాయం కావడంతోఆర్దికంగా పరిస్దితులు సహకరించకపోవడం వల్ల పిల్లలు,విద్య,ఉద్యోగ ఉపాధి రంగాల్లో పురోగతి సాధించలేక పోతున్నారని తమ ఆవేదన వ్యక్తం చేశారు.మా బిడ్డల భవిష్యతు కోసం మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసి ప్రతి ఏడాది ఐదు వేల కోట్ల రూపాయలు కేటాయించి రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్దిని,విద్యార్దులకు హస్టల్ భవననిర్మాణల కోసం రెండు ఎకరాల స్దలం ఐదు కోట్ల రూపాయల నిధులు కేటాయించాలని దశాబ్ద కాలంగా కాపుల హక్కుల పరిష్కారం కోసం బిఆర్ఎస్ మేనిఫెస్టోలో చేర్చాలని మంత్రి కమలాకర్,ఎంపి రవిచంద్ర,దేవయ్యలు కలిసి మంత్రి కేటీఆర్‌కు విన్నవించారు.కలిసిన వారిలో మునూ న్నరు కాపు నాయకులు ఉన్నారు.

## అక్రమ మద్యం పట్టివేత

**ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:**

అక్రమంగా మద్యం అమ్మితే కఠిన చర్యలు తప్పవని ఇంద్రవెల్లి ఎస్సై సునీల్ హెచ్చరించారు. గురువారం మండలంలోని వివిధ గ్రామాలలో అక్రమ మద్యాన్ని అమ్ముతున్నారు అనే సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించగా 22415 రూపాయల విలువగల అక్రమ మద్యం లభించడంతో దానిని సీజ్ చేశారు. ఈమేరకు జలం తండా గ్రామానికి చెందిన బరద్వల్ నానాక్‌సింగ్, ఇంద్రవెల్లి చెందిన నాగర్ గోజే, కృతల్వార్ సత్యనగర్, హిరపూర్ చెందిన చోలే మారుతి, యమైకుంట గ్రామానికి చెందిన సబ్లే సర్ధార్ సింగ్, సబ్లే జైల్ సింగ్ వీరిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై సునీల్ మాట్లాడుతూ ఎవరైనా అక్రమంగా మద్యాన్ని అమ్మినట్లు అయితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమావళిని ఎవరూ ఉల్లంఘించకూడదని సూచించారు.

## ముందస్తు బతుకమ్మ సంబరాలు

**జైనథ్, ప్రభాతవార్త:**

మండలంలోని కాన్పమేడిగూడ రోడ్ పాఠశాలలో ఘనంగా ముందస్తుగా బతుకమ్మ సంబరాలను ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. సెలవులు ముగింపు రోజున రంగు రంగుల పువ్వులతో బతుకమ్మలను జిల్లా పరిషత్ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు తయారు చేశారు. తిరొక్క పువ్వులతో బతుకమ్మలను అందంగా తయారు చేశారు. తెలంగాణ సంస్కృతిని చాటారు. సాత్నాల ప్రాజెక్ట్‌లో బతుకమ్మలను వదలిపెట్టారు. ఈకార్య క్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యా యులు సత్యవాన్ చిక్టే, కొనిగెల నారాయణ, ఉపాధ్యాయురాళ్లు, మంజుష, జ్యోతి, వసుదా ఉపాధ్యాయులు సంతోష్, పెంటపర్తి ఊశన్న, భవాని ఆనంద్, ప్రకాష్, భూమయ్య, నాందేవ్, దేవిదాస్, కృష్ణమూర్తి, గ్రామస్తులు లక్ష్మీ, కమల, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## ముందే వచ్చిన పూల సింగిడి



**గోవిందరావుపేట ప్రభాతవార్త:**

శుక్రవారం నుండి దసరా సెలవులు ప్రారంభం అవుతున్న సందర్భంగా గోవిందరావుపేట మండల కేంద్రంలో ప్రభుత్వ బాలికల పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు గొంది దివాకర్, సిపిఎస్ స్కూల్ హెడ్మాస్టర్ రఘురాంల ఆధ్వర్యంలో, పాఠశాలలో ఘనంగా బతుకమ్మ వేడులను ముందస్తుగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థిని విద్యార్థులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చడం జరిగింది. విద్యా ర్థులందరూ సాంప్రదాయ దుస్తులలో తయారై వచ్చారు. ఆ తర్వాత బతుకమ్మలను పెట్టి విద్యార్థులు బతుకమ్మ పాటలు పాడుతూ.. ఆనందంగా వేడుకలు జరుపుకున్నారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో కాసేపు బతుకమ్మ ఆట ఆడి అనంతరం బతుకమ్మలను, రంగాపూర్ వేళ్లే కాలువలో వదిలేశారు. బతుకమ్మ వేడుకలను ఉద్దేశించి ప్రధానోపాధ్యా యులు మాట్లాడుతూ..పిల్లలు బతుకమ్మలను చూస్తే ముందుగానే పూలసింగిడి పాఠశాలలో విసిరినట్టుగా ఉందని పండగల ద్వారా సంస్కృతి సంప్రదాయాలు వారసత్వంగా ముందు తరాలకు అందుతాయని ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులకి మన వారసత్వ సంప్రదాయాల గురించి అవగాహన కలుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనలోనే సంక్షేమం సాధ్యం



**గూడూరు, అక్టోబర్ 12, ప్రభాతవార్త**

రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాల సంక్షేమం సాధ్యమవుతుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి చెట్టె వెంకటేశ్వర్లు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొల్లికొండ మధు అన్నారు. మండలంలోని సీతానాగారం గ్రామంలో గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇటీవల హైదరాబాద్‌లోని తుక్కుగూడ బహిరంగ సభలో పార్టీ నేత సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీ సంక్షేమ పథకాల గురించి వారు తమ ప్రచారంలో వివరించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర కలను సాకారం చేసిన సోనియాగాంధీకి రాష్ట్ర ప్రజలు రుణపడి ఉండాలన్నారు. ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్ పాలనకు అంతం పలికి కాంగ్రెస్‌ను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు వీరస్వామి, నరేష్‌రెడ్డి, మహేందర్, శ్రీనివాస్, హెచ్చు శివ, లక్ష్మీనారాయణ, కిషన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పది విద్యార్థులు ప్రణాళికబద్ధంగా చదువాలి

కురవి, అక్టోబర్12, ప్రభాతవార్త

పదొవ తరగతి విద్యార్థులకు ప్రణాళికబద్ధంగా చదివితే 10/10.జిపిఎ సాదించవచ్చని కురవి బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల ప్రధానోపాద్యాయుడు డిసిఎస్ శర్మ అన్నారు. గురువారం పాఠశాలలో జరిగిన సమావేశంలో హెచ్‌డబ్ల్యూఓ పద్మతో కలసి మాట్లాడుతూ.. విద్యార్థులకు పండు గలకు, జాతర్లకు ప్రాధాన్యత ఇచ్చి సమయాన్ని వృధాచేయకుండా సెలవులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థినుల తల్లిదండ్రులు ప్రతి రెండవ శనివారం మాత్రమే కలసి వెళ్లాలని సూచించారు. అనంతరం విద్యార్ధినుల ప్రగతిని వారి తల్లిదండ్రులకు వివరించి బతుకమ్మ



సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు వెంకన్న, రవి, మంగిలాల్, రమేష్, ధర్మ, కరంచంద్, గోవర్ధన్, విద్యార్థినులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**-సూదనపల్లిలో పాఠశాలలో బతుకమ్మ సంబరాలు:**

మండలం లోని సూదనపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాద్యా యుడు ధరావత్ వెంకన్న అధ్యక్షతన బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు చిన్నం ప్రదీప్, తాతారావు, మాధవరావు, ఎం.డి అంజద్‌పాష, అశ్మత్‌పాషా, విజయ్, సంధ్యారాణి, సురేష్, విద్యార్థినులు పాల్గొన్నారు.

# కొత్త హామీలన్నీ ఎన్నికల లబ్ధి కోసమే

**-రేవూరి ప్రకాష్ రెడ్డి,**

నర్సంపేట, అక్టోబర్ 12, ప్రభాతవార్త

బిఆర్ఎస్ ప్రభుత్వం కొత్తగా ఇచ్చిన హామీలన్నీ ఎన్నికలలో లబ్ధి పొందడం కోసమేనని బిజెపి రాష్ట్ర నాయకుడు మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు.గురువారం పట్టణంలోని ఐఎంఏ హాల్లో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గతంలో ఇచ్చిన హామీలకే దిక్కులేదు కానీ కొత్త నిర్ణయాలు కొంపలు ముంచేం దుకేనని అన్నారు.ఎన్నికలు సమీపిస్తున్న వేళా మరోసారి ప్రజలను మోసం చేసేందుకే కేసీఆర్ కుట్ర పన్నుతు న్నారన్నారు. నర్సంపేటను జిల్లా కేంద్రంగా చేస్తానని మాట ఇచ్చిన ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రజలకు ఏమి సమాధానం చెబుతా రన్నారు. యువ నాయకుడేనని చెబుకుంటున్న పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రజలను మోసం చేయడంలో కేసీఆర్‌ను మించి పోయాడ న్నారు. పట్టణంలో రిజిస్టేషన్ కార్యాలయం నిర్మించ లేదని, కుమ్మరికుంట పార్కుకు దిక్కు లేదని, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం ఏమైందని అన్నారు.దొడ్డ మోహన్ రావు 19 ఏకరాల స్థలం ఇస్తే అందులో రెడిమిక్స్ ప్లాంటు పెట్టుకొని లబ్ది పొందారన్నారు.2014లో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇస్తానని,2018లో ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షలు ఇస్తానని,ఇప్పుడు గృహలక్ష్మి పేరుతో రూ.3 లక్షలు ఇస్తామని చెబుతూ ప్రజలను మోసం చేస్తున్నారని



అన్నారు.హుజురాబాద్ ఉప ఎన్నిక ఎత్తుగడగా ప్రవేశపెట్టిన దళిత బంధు పథకం ఏమైంది అన్నారు.మోసం చేసి సెంట్‌మెంట్‌తో గెలవడమే బిఆర్ఎస్ విధానం అన్నారు.ప్రతిపక్షాలు ఇచ్చే వాగ్ధానాలు నేరవేర్చలేనివని కేటీఆర్,హరీష్ రావులు మాట్లాడడం గురివింద గింజ తన కింద ఉన్న నలుపును మరిచి పోయి మాట్లాడినట్లుగా ఉందన్నారు.ఎరువులు రైతులకు పూర్తిగా ఉచితంగా ఇస్తామంటూ గతంలో ప్రకటించిన కేసీఆర్ ప్రభుత్వం మాట మార్చిందన్నారు.బిజెపి పాలిత రాష్టాలలో డిజిల్ ధరలు తగ్గిస్తే మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఎందుకు తగ్గించలేదని అన్నారు.ఇంటికో ఉద్యోగం, దళితులకు మూడెకరాల భూమి, దళిత ముఖ్యమంత్రి,నిరుద్యోగ బృతి వంటి హామీలు విస్మరించడన్నారు.కేసీఆర్ సరికొత్త ఎత్తుగడలతో పాటు స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మాటలకు ప్రజలు మోసపోతే నర్సంపేటను ఎవరు బాగుచేయలేమని అన్నారు,నా హయంలో జరిగిన అభివృద్ధి నీ కళ్లేదుటే కనబడుతుందని నియోజకవర్గ ప్రజలు సరి అయిన నిర్ణయం తీసుకొని అభివృద్ధికి బాటలు వేయాలన్నారు.ఈ సమావేశంలో ఆ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నరిసంహా రాములు, పట్టణ అధ్యక్షులు బాల్నే జగన్, రేసు శ్రీనివాస్, కమ్మంపాటి ప్రతాప్, సుదర్శన్, సందీప్, సంతోష్ నాయక్, పాల్గొన్నారు.

# తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ఆదరించండి

**కేసీఆర్ కుటుంబ పాలనను తరిమికొట్టండి**

**బిజెపి మతాలు కులాల మధ్య చిచ్చుపెట్టే పార్టీ**

**రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్,బిజెపికి తగిన బుద్ది చెప్పాలి**

**-మాజీ డిసిసిబి చైర్మన్ జంగా రాఘవరెడ్డి**

**కాంగ్రెస్ ఆరు గ్యారంటీలపై మహిళా అవగాహన సదస్సు**

హన్మకొండ,ప్రభాతవార్త ప్రతినిధి



తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్ష మేరకు తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ పార్టీకి అ ండగా నిలిచి రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీనిఅదరించాలని మాజీ డిసిసిబి చైర్మన్ జంగా రాఘవరెడి్డ మహిళాలను కోరారు.గురువార హన్మకొండ జిల్లా 5వ డివిజన్ శారదా గార్డెన్స్‌లో నిర్వహించిన కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాలపై మహిళా అవగా హన సదస్సును నిర్వహించారు.ఈ కార్యక్ర మానికి మాజీ డిసిసిబి చైర్మన్ జంగా



రాఘవరెడ్డి హాజరై మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఒక కేసీఆర్ కుటుంబా నికే లబ్ది జరుగుతుందని విమర్శించారు. తెలంగాణ ప్రజల కష్టాలు చూసి చలించిన తెలంగాణ తల్లి సోనియా గాంధీ ఆరు గ్యారంటీ పథ కాలను ప్రవేశపెట్టా రన్నారు. మహిళా శక్తి అండగా నిలబడితే యుద్ధంనైనా గెలవ వచ్చు నని అన్నారు. మహిళలు అందరూ సోనియా గాంధీకి అండగా నిలవాలని ఆయన పిలుపు నిచ్చారు. స్తానిక ఎమ్మెల్యే వినయ్ భాస్కర్‌ని ప్రజలు నాలుగు సార్లు ఓట్లు వేసి గెలిపిస్తే తను ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. నియోజకవర్గ ప్రజల కనీస అవసరాలు డబుల్ బెబ్‌రూం ఇండ్లు,బస్తిల అభివృద్ధి,వరద ప్రభా వానికి గురి కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఇలా ఒక్కటి కూడా నెరవేర్చ లేదన్నారు.కానితన సొంత లాభం కోస ం వినయ్‌భాస్కర్ పని చేస్తు న్నారని విమర్శించారు.కేంద్రంలో బిజెపి అధికాం ంలోకి వచ్చిన తర్వాత నిత్యావసర సరుకుల ధరలను విపరీతంగా పె ంచి సామాన్యులను ఇబ్బందులకు గురి చేస్తుందని దుయ్యబట్టారు. మతాలు, కులాల మధ్య చిచ్చు పెట్టి ప్రజలను విభజించి పాలించే తత్వం బిజెపి పార్టీదని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో కేసీఆర్ కుటుంబ పాలనను తరిమికొట్టి కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని మహిళాలను కోరారు.కార్యక్రమంలో కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, యూత్‌కాంగ్రెస్ నాయకులు, సీనియర్ నాయకులు, మహిళ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగును నింపడమే బతుకమ్మ

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్12, ప్రభాతవార్త



ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపడమే బతుకమ్మ పండుగ అని మండలంలోని అమనగల్ పాఠశాల ప్రధానోపాద్యాయులు కళ్లెం వెంకట్‌రెడ్డి అన్నారు. గురువారం పాఠశాలలో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రకృతిని ఆరాదించే పెద్ద పండుగ బతుకమ్మ అని పూలు బాగా వికసించే కాలంలో, జలవనరులు సంమృద్ధిగా పొంగిపోరలే సమయంలో బతుకమ్మ పండుగ వచ్చి భూమితో, జలంతో మానవ సంభందాన్ని సంబరంగా జరుపుకుంటుందని ఈ సంబరాలు జరుపుకునే వారం అంతట స్త్రీలు బొడ్డెమ్మను బతుకమ్మతోపాటు చేసి నిమజ్జనం చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాద్యాయులు సత్యశంకర్, ఉపాద్యాయులు వెంకన్న, కవిత, జనార్ధన్, శశిధర్, రమేష్, బాలాజీ, యుగందర్, శ్రీనివాస్, రామాచారి, ఉస్మాన్, అరుణ, హైమ, షమీం తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో మద్యం అమ్మితే చట్టపరమైన చర్యలు

దుగ్గొండి, అక్టోబర్ 12, ప్రభాతవార్త



గ్రామాల్లో మద్యం అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని రూరల్ సిఐ పూల్లాల కిషన్, ఎస్సై పరమేష్ అన్నారు.మండల కేంద్రం పోలీస్ స్టేషన్‌ల్లో గురువారం బెల్ట్ షాపులు నిర్వహిస్తు యజమానులందరకీ అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా కౌన్సిలింగ్ నిర్వహించి స్థానిక తహసీల్దార్ రవి చంద్రారెడ్డి ముందు బైండ్ ఓవర్ చేశారు.

## రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు సూరిపల్లి విద్యార్థులు

నెక్కొండ, అక్టోబర్ 12, ప్రభాతవార్త



అక్టోబర్ 8వ తేదీన శంభునిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన 67వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి ఖో ఖో పోటీలలో సూరిపల్లి ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు దొమ్మటి అనిత మరియు కాటా రక్షితలు తమ అత్యుత్తమ ప్రతిభా కనబర్చి రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు సూరిపల్లి ఉన్నత పాఠశాల గెజిటెడ్ హెడ్మాస్టర్ బత్తుల పరమేశ్వర్ తెలిపారు.ఈ రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలు వనపర్తి జిల్లాలో అక్టోబర్ 13వ తేదీ నుండి అక్టోబర్ 15వ తేదీ వరకు జరుగుతాయని పిఈటి కోట రాంబాబు తెలిపారు.రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైన అనిత మరియు రక్షితలకు మంచి శిక్షణ ఇచ్చిన పిఈటి రాంబాబుని పాఠశాల గెజిటెడ్ హెడ్మాస్టర్ బత్తుల పరమేశ్వర్ అభినందించారు.ఈ కార్యక్రమంలో సూరిపల్లి గ్రామ సర్పంచ్ సింగారపు గీత భాస్కర్, గ్రామ ఎంపిటిసి మాదాటి శారద శ్రీనివాస్, ఎస్ఎంసి చైర్మన్ పరకాల వెంకటమల్లు , సురిపల్లి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్, రవీందర్, జోగయ్య, రమేష్, శాంతవతి, నర్ససింగరావు, అన్నపూర్ణ, బాబు, వెంకటలక్ష్మి, మరియు పాఠశాల విద్యార్థులు అభినందించారు.

# బతుకమ్మ ఉత్సవాల ఏర్పాట్లపై కలెక్టర్‌కు వినతి

**కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కాశిబుగ్గ దసరా ఉత్సవ సమితి**

*పోచమ్మ మైదాన్, అక్టోబర్ 12, ప్రభాతవార్త*

బతుకమ్మ, దసరా పండుగకు కావల్సిన ఏర్పాట్ల గురించి కలెక్టర్ పి.ప్రావీణ్యకు కాశిబుగ్గ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో గురువారం మెమోరాండం అందజేశారు. కాశిబుగ్గ ఉత్సవ సమితి అధ్యక్షులు ధూపం సంపత్ ఆధ్వర్యంలో కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి ఉత్సవాల ఏర్పాట్ల గురించి వినతి పత్రం అందజేశారు. అందుకు స్పందించిన కలెక్టర్ బతుకమ్మ, దసరా



ఉత్సవాలకు కావల్సిన ఏర్పాట్లు పూర్తి చేయిస్తామని హామీ ఇచ్చారు. అలాగే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉత్సవ ఏర్పాట్ల పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో 19వ డివిజన్ కార్పొరేటర్ ఓని స్వర్ణలత భాస్కర్, దసరా ఉత్సవ సమితి కన్వీనర్ మాజీ కార్పొరేటర్ బయ్యా స్వామి, ప్రధాన కార్యదర్శి బాంబుల కుమార్, ఆర్టీఏ సభ్యులు గోరంటల మనోహార్, గుత్తికొండ నవీన్, ఓం ప్రకాశ్ కొలారియా, దుబ్బ శ్రీనివాస్, మార్టిన్ లూథర్, వేముల నాగరాజు, సిద్దోజు శ్రీనివాస్, రాచర్ల శ్రీనివాస్, మార్త అంజనేయులు, రామ యాదగిరి, ములుక సురేష్, కోట సతీష్, వలవదాసు గోపి, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రవర్తన నియమావళిని మీడియా పాటించాలి

**ఫిర్యాదుల కోసం 1950 టోల్ ఫ్రీ కాల్ సెంటర్**

**సీ విజిల్ యాప్ పై విస్తృత ప్రచారం చేపట్టాలి**

**సామాజిక మాధ్యమాల్లో అసత్యాలు పోస్టు చేయరాదు**

**జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి, ఎస్పీ గౌస్ ఆలం**

*ములుగు, అక్టోబర్ 12, ప్రభాతవార్త :*

ఎన్నికల ప్రవర్తన నియమావళిని మీడియా తూచా తప్పకుండా పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ లో రిటర్నింగ్ అధికారి అంకిత్, జిల్లా ఎస్పీ గౌస్ ఆలం కలిసి రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నిర్వహణపై ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ ప్రతినిధులతో ప్రత్యేకంగా గురువారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత ఎన్నికల కమీషన్ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసినందుకు ఎన్నికల ప్రవర్తన నియమాలను ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా తూచా తప్పకుండా పాటించాలని ఆమె తెలిపారు.ఎన్నికల కోడ్ ఉల్లంఘన ఫిర్యాదుల కోసం 24 గంటల 1950 టోల్ ఫ్రీ కాల్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి షెడ్యూల్ విడుదల చేసిందని, ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ నవంబర్ 3న వస్తుందని, నవంబర్ 3 నుండి నవంబర్ 10వ తేదీ వరకు నామినేషన్‌ల స్వీకరణ ఉంటుందని, నవంబర్ 13 వరకు నామినేషన్ల స్క్రూటినీ నవంబర్ 15 వరకు నామినేషన్‌ల ఉపసంహరణ గడువు ఉంటుందని, నవంబర్ 30న పోలింగ్, డిసెంబర్ 3న కౌంటింగ్ నిర్వహిస్తారని ఆమె తెలిపారు. ములుగు జిల్లాలో 2వ ఓటరు జాబితా సవరణ తుది ఓటరు జాబితా ప్రకారం, అర్హులైన ప్రతి ఒక్కరు ఓటర్ జాబితాలో తమ పేరు సరిచూసుకోవాలని, జాబితాలో పేరు లేని వారు అక్టోబర్ 31 వరకు ఓటరుగా నమోదు చేసుకునేందుకు అవకాశం ఉందని అన్నారు. ములుగు జిల్లాలో ఎన్నికల నిర్వహణకు 303 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఓటర్ కు రెండు కిలోమీటర్ల రేడియస్ లో పోలింగ్ కేంద్రాలు ఉండేలా చర్యలు తీసుకున్నామని, అవసరమైన మేర బ్యాలెట్ యూనిట్లు కంట్రోల్ యూనిట్లు వివి ప్యాట్లు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఎన్నికల కమీషన్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన వెంటనే జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి వర్తిస్తుందని తెలిపారు. మతం, కులం, ప్రాంతం పై విద్వేషాలు పెంచే విధంగా వ్యాఖ్యలు చేయడం నిషేధమని, ఓటర్లను ప్రలోభాలకు గురి చేయడం బెదిరింపులకు చేయడం తప్పుడు ప్రచారాలు చేయడంపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. రాజకీయ పార్టీలకు నాయకులకు సమావేశాలు నిర్వహించేందుకు సింగిల్ విండో సిస్టం ద్వారా అనుమతులు అందిస్తామని, ముందు ఎవరు దరఖాస్తు చేసుకుంటే వారికి అనుమతి ఉంటుందని, ఉదయం 6 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు లౌడ్ స్పీకర్లు వినియోగించడానికి వీలు లేదని అన్నారు. రాజకీయ సమావేశాలు ఆలయాలు, మజీదులు, చర్చిలు, ప్రార్థన స్థలాలు ఉండవద్దని, పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో ఉండవద్దని కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన పై వచ్చే ఫిర్యాదులను పరిష్కరించేందుకు సర్వే సర్వేలయన్స్ బృందాలను, ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలను, వీడియో సర్వేలెన్స్ బృందాలను, ఎంసీఎంసీ కమీటీ, ఇతర కమిటీలను ఏర్పాటు చేశామని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నయమావళి పై ఫిర్యాదులను ప్రజల 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా, సీ విజిల్ యాప్ ద్వారా చేయవచ్చునని తెలిపారు. కలెక్టరేట్‌లో ఫిర్యాదులు స్వీకరించేందుకు 24 గంటల కాల్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని, సీ విజల్ యాప్ లో లైవ్ వీడియో అప్ లోడ్ చేసిన 100 నిమిషాల గడువులోపు, అధికారులు క్షేత్రస్థాయిలో చేరుకొని ఫిర్యాదు పై చర్యలు




తీసుకుంటారని అన్నారు. జిల్లాలో కరపత్రాలు, ఫ్లెక్సీలు, బ్యానర్లు ముద్రించే సమయంలో ప్రింటింగ్ ప్రెస్ ఫోన్ నెంబర్, అదేవిధంగా ఎవరు ప్రింట్ చేయనున్నారు, వారి ఫోన్ నెంబర్, ఎన్ని ప్రతులు ప్రింట్ చేశారు. వంటి వివరాలను తప్పనిసరిగా పేర్కొవాలని, ఈ అంశాన్ని అన్ని ప్రింటింగ్ ప్రెస్ యజ మానులకు సమాచారం అందించామని జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి వివరించారు. ఎన్నికలు నిర్వహించే సమయంలో సామాజిక మాధ్యమాలలో అసత్య ప్రచారాలు ఇతర ప్రాంతాలలో జరిగిన వీడియోలు, ఇక్కడ జరిగినట్లు ప్రచారం చేయడం, పాత వీడియోలను ప్రచారం చేయడం, ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో ప్రజలను అయోమయానికి గురిచేసే విధంగా అసత్యాలు వదంతులు ప్రచారం చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ (ఎంసిఎంసి) పర్యవేక్షిస్తుందని తెలిపారు. వాట్సాప్ గ్రూపుల్లో తప్పుడు సమాచారం వ్యాప్తి చెందకుండా అడ్మిన్‌లు పూర్తిగా జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఎస్పీ గౌస్ ఆలం మాట్లాడుతూ అక్రమ నగదు, లిక్కర్ సరఫరా జరక్కుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో ఫేక్ న్యూస్ ప్రచారం చేయవద్దని, ఒక మతాన్ని గాని ప్రాంతాన్ని గాని ఒక వ్యక్తిని గాని కించపరిచే వ్యాఖ్యలు చేయవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంసిఎంసి కమిటీ మెంబర్ ఎస్. శ్రీధర్, డిపిఆర్ఓ ఎండీ. రఫిక్, పాత్రికే యులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## పత్తి పంటల పై క్షేత్రస్థాయి ప్రదర్శన నిర్వహించిన కెవికె శాస్త్రవేత్తలు

*ఖిలా వరంగల్ అక్టోబర్ 12 ప్రభాతవార్త:*



పీవీ నరసింహారావు తెలంగాణ పశు వైద్య విశ్వవిద్యాలయం పరిధిలో సంగెం మండలం దత్తత గ్రామమైన గవిచెర్లలో కృషి విజ్ఞన కేంద్రం మమునూరు కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయ కర్త డా.రాజన్న అధ్వర్యంలో శాస్త్రవేత్త ల బుద్ది తో పత్తి పంటల పైన క్షత్ర స్థాయి ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా శాస్త్రవేత్తలు మొదటగా గ్రామంలో వ్యవసాయంలో, పాడి పశువులలో వచ్చే వివిధ సమస్యలను మరియు తక్కువ దిగుబడికి గల కారణాలను అడిగి తెలుసు కున్నారు. తర్వాత పత్తి పంటలను వివిద రకాల చీడ పీడల ఉనికి గమనించడానికి క్షేత్ర స్థాయి ప్రదర్శనలు నిర్వహించారు. ప్రస్తుతం పత్తి పంట 110 నుండి 120 రోజులతో పూత కాయ వేసే దశలో ఉంది. ఈ దశలో పచ్చ దోమ మరియు గులాబీ రంగు పురుగు ఉదృతి తో పంట దిగుబడిని తగ్గిస్తుంది కావున రైతులు ఎకరానికి 8 లింగాకార్షక ఎరలు అమర్చు కోవాలని, గ్రుడ్డి పూలను ఎరి వేయాలని మొదటి దశలో వేసనూనె లీటరు నీటికి 5 మిల్లీ లీటర్ మరియు ప్రొఫినోఫోస్ 2మాల్ లీటర్ నీటికి కలిపి పిచికారి చేయవలెను అని సూచించారు. పచ్చ దోమ నివారణకు ఫ్లనికమిడ్ 0.5 గ్రా లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డా.సౌమ్మ, డా.రాజు రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో బతుకమ్మ వేడుకలు

*వేలేరు అక్టోబర్ 12 ప్రభాతవార్త:*



మండల కేంద్రం వేలేరుతో పాటు వివిధ గ్రామాలలోని ప్రభుత్వ పాఠ శాలల్లో గురువారం బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వ హించారు. శుక్ర వారం నుండి తెలంగాణ ప్రతిష్టాత్మక పండుగ బతుకమ్మ దసరా ఉత్సవాలను పురస్కరించుకొని ప్రభుత్వం సెలవుల ప్రకటించిన నేపథ్యంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో తెలుగు ఉపాధ్యాయుల పర్యవేక్షణలో సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబిచేలా బతుకమ్మలను పేర్చి పాటలను పాడుతూ ఆనంద డోలికల్లో మునిగితేలారు. మండల కేంద్రం వేలేరు, ఎర్రబెల్లి, శాలపల్లి తదితర గ్రామాలలో జడ్పిహెచ్ఎస్, ఎంపీపీఎస్, ప్రధానోపాధ్యాయులు జి రాజన్న, ఎం చంద్రమౌళి లీలాబాయి, గణపతి నాయక్, ఎర్ర తిరుపతి తదితర ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో తెలుగు ఉపాధ్యాయులు పోతుల ఉమాదేవి, కుమారస్వామి, కోటేశ్వర్ తదితర ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో విద్యార్థులు రంగుల దుస్తులు ధరించి బతుకమ్మలను పేర్చి ఆడి పాడారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు తడిత, రాధిన, వసంత రాణి, లీలారాణి, సుజాత, మాధవి, విజయ, వెంకటేశ్వర్లు, రాధిక, వాణి, సిఆర్పి మొగిలిచర్ల శ్రీనివాస్ పాఠశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## విద్యార్థులు దేశభక్తి కలిగి ఉండడం గొప్ప లక్షణం

*ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 12 ప్రభాతవార్త :*

విద్యార్థులు దేశభక్తి కలిగి ఉండడం గొప్ప లక్షణం అని కేయూ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎన్.ప్రసాద్ అన్నారు. విశ్వవిద్యాలయ ఫార్మసీ కళాశాలలో గురువారం నిర్వహించిన మేరిమట్టి మేరిదేశ్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. జాతీయ భావన, దేశంపట్ల గౌరవం, ఈనేలపట్ల అభిమానం జీవితాంతం ఉండాలని అన్నారు. జనని, జన్మభూమి స్వర్గం కన్నా గొప్పది అన్నారు. 150మంది ఫార్మసీ విద్యార్థులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో జాతీయ సేవాపథకం ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ సుజాత, డాక్టర్ సునీత, శశిధర్ పాల్గొన్నారు.





## నేడు ఆర్ట్స్ కళాశాలలో బతుకమ్మ సంబరాలు

*ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 12 ప్రభాతవార్త :*

తెలంగాణ సాంప్రదాయక పూలపండుగ బతుకమ్మ సంబరాలను శుక్రవారం పదిన్నర గంటలకు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించబడుతుందని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య తెలిపారు. ఈకార్యక్రమంలో డిగ్రీ, పీజీ విద్యార్థులతోపాటు కళాశాల బోధన బోధనేతర ఉద్యోగస్తులు పాల్గొనాలని,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేయూ వీసీ ఆచార్య తాటికొండరమేష్ పాల్గొని బతుకమ్మసంబరాలను ప్రారంభిస్తారని ప్రిన్సిపల్ పేర్కొన్నారు.

# జనగామ వార్త



## వాహనాల తనిఖీలో కిలో గంజాయి పట్టివేత

**జనగామ టౌన్, అక్టోబరు 12 ప్రభాతవార్త :**



జనగామ పట్టణంలో వాహనాలు తనిఖీలలోభాగంగా కిలో ఎండుగంజాయిని పట్టుకున్నట్లు సీఐ ఎలబోయిన శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. సీఐ తెలిపిన వివరాలు... జనగామ జిల్లాకేంద్రంలోని రైల్వేబ్రిడ్జిదగ్గర గురువారం బాణాపురంకు వెళ్లే రోడ్డులో ఎస్ఐ ఎం.శ్వేత పోలీసు సిబ్బందితో కలిసి వాహనాలను తనిఖీ చేస్తుండగా జనగామనుంచి బాణాపురం వైపుకు వస్తున్న హీరోహోండా బైక్‌పై జనగామ బాణాపురంకు చెందిన బండి సంజయ్ (22) వస్తు పోలీసులను చూసి బైక్‌ను పక్కన ఆపి పారిపోతుండగా వెంబడించిన పోలీసులు అతడిని పట్టుకొని విచారించగా బైక్ ట్యాంక్‌లో గంజాయి ఉన్నదని తెలుపడంతో బండిసంజయ్‌ని తహసీల్దార్ ముందు హాజరుపరిచినట్లు తెలిపారు. ఈసందర్భంగా సంజయ్‌ని విచారించగా జనగామ రైల్వేస్టేషన్ ఏరియాలో గుర్తుతెలియని వ్యక్తుల వద్ద గంజాయి కొనుగోలు చేసి కొద్దిగా సేవించి మరికొంత గంజాయిని తీసుకెళ్లుతున్నట్లు తెలిపారు. బైక్ ట్యాంక్ కవర్‌లో తనిఖీచేయగా ఒక ప్లాస్టిక్ కవర్‌లో రూ.25వేల విలువైన ఒక కిలో ఎండుగంజాయి టేప్‌తో చుట్టి ఉందని తెలిపారు. పట్టణంలో గంజాయి నిదింతుల గురించి విచారణ జరుగుతున్నదని, మిగతా గంజాయి విక్రయదారులను పట్టుకుని తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. యువత ఎటువంటి మత్తు పదార్థాలకు, గంజాయికి అలవాటు పడకూడదని సీఐ శ్రీనివాస్ సూచించారు.

## సందడిగా ముందస్తు బతుకమ్మ వేడుకలు

**తరిగొప్పుల, అక్టోబరు 12 ప్రభాతవార్త :**



రంగురంగుల పూలు, బతుకమ్మ పాటలు, ఆడపిల్లల నృత్యాలు తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా ఆటపాటలతో ఆకట్టుకున్న తీరు మండలకేంద్రంలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో గురువారం జరిగింది. బతుకమ్మ పండుగను పురస్కరించుకుని శుక్రవారం నుంచి పాఠశాలలకు దసరా సెలవులు ప్రకటించడంతో చివరిరోజు పాఠశాల హెచ్ఎం వాంకార్ రామచందర్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయునీలు విద్యార్థినీలు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి సాంప్రదాయ దుస్తులు ధరించి ఆడిపాడారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం మాట్లాడుతూ తెలంగాణ పండుగలకు ఎంతో విశిష్టత ఉంటుందన్నారు. సంస్కృతి సాంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనం బతుకమ్మ పండుగ అని పేర్కొన్నారు. భక్తిశ్రద్ధలతో బతుకమ్మ పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. అందరికి ముందస్తుగా బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియచేశారు.

## బడిలో బతుకమ్మ సంబరాలు

**కొడకండ్ల, అక్టోబరు 12 ప్రభాతవార్త :**



మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ఎస్సీ కాలనీలో పాఠశాలలకు శుక్రవారం నుంచి దసరా సెలవులు కావడంతో గురువారం ప్రాథమిక పాఠశాల ఎస్సీ కాలనీలో బడి బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు బతుకమ్మలు పేర్చి బతుకమ్మ పాటలు పాడుతూ చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దోర్నం ప్రభాకర్, ఉపాధ్యాయులు కుసుమరాజు, గడ్డం కవిత, వందేమాతరం వాలంటీర్ మామిడాల అంగన్‌వాడీ టీచర్లు నర్సమ్మ వినోద పాల్గొన్నారు.

## జిల్లా ఎన్నికల అధికారిని తొలగించాలని రాష్ట్ర చీఫ్ ఎన్నికల కమిషనర్‌కు వినతి

**జనగామ, అక్టోబరు 12 ప్రభాతవార్త :**

జనగామ జిల్లా ఎన్నికల అధికారిగా విధులు నిర్వహిస్తున్న సిహెచ్.శివలింగయ్య అధికార పార్టీకి ఏజెంట్‌గా అనుకూలంగా, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు తొత్తుగా వ్యవహరిస్తున్నారని అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు వంగాల మల్లారెడ్డి, సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, బీఎస్పీ జనగామ నియోజకవర్గ ఇన్‌చార్జి జేరిపోతుల కుమార్ ఆరోపిస్తూ ఎన్నికల చీఫ్ కమిషనర్‌కు మెమోరాండం అందచేసినట్లు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీలకు ప్రజాసంఘాలకు సమస్యలపై వచ్చిన వారికి సమయం ఇవ్వకుండా కలెక్టర్ క్యాంపు కార్యాలయానికి పరిమితమై కలెక్టర్ శివలింగయ్య తాను విధులు సక్రమంగా



నిర్వహించడం లేదని, ఫిర్యాదులు చేసినా పార్టీలను పక్షపాత ధోరణితో వ్యవహరిస్తు సహకరించడంలేదని, అలాగేజనగామ జిల్లా కలెక్టర్‌గా రెండు సంవత్సరాల నుంచి ఉన్నారని, లాంగ్ స్టాండింగ్‌గా జిల్లాలో బాధ్యతలో కొనసాగుతున్నారన్నారు. ఇలాంటి వారు ఎన్నికల విధినిర్వహణలో ఉంటే పాలకపార్టీకి అనుకూలంగా వ్యవహరించే పరిస్థితి ఉంటుందని, ప్రజాస్వామ్య పరిరక్షణకు ఎన్నికలు సజావుగా నిర్వహించడానికి తక్షణం ఎన్నికల అధికారిగా బాధ్యతలనుంచి తొలగించి రాజ్యాంగ స్ఫూర్తిని పరిరక్షించాలని కోరుతూ రాష్ట్ర చీఫ్ ఎన్నికల కమిషనర్ వికాస్‌రాజ్ ఐఏఎస్‌ను కలిసి హైదరాబాద్‌లోని బూరుగుల రామకృష్ణయ్య భవనంలో వినతిపత్రం అందించడం జరిగిందన్నారు. అలాగే గతంలో జనగామ జిల్లాలో అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ తీర్మానం ప్రతులను పత్రిక ప్రకటనలు ఢిల్లీ సెంట్రల్ ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేసిన ప్రతులను కమిషన్‌కు సమర్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, జనగామ కాంగ్రెస్‌పార్టీ నాయకులు జాయ మల్లేశ్, గాజుల రాజు తదితరులు పాల్గొన్నారు.

## పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఎవరో జనగామ ప్రజలకు తెలియదు..!

### -బీజేపీ జిల్లా అధ్యక్షుడు దశమంత్‌రెడ్డి

**బచ్చన్నపేట, అక్టోబరు 12 ప్రభాతవార్త :**



పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఎవరో జనగామ ప్రజలకు తెలియదని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంత్‌రెడ్డి అన్నారు. బచ్చన్నపేట మండలకేంద్రంలో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెండుసార్లు ఎమ్మెల్సీగా గెలిచిన పల్లా రాజేశ్వర్‌రెడ్డి జనగామకు ఏం చేశాడో చెప్పాలని డిమాండ్‌చేశారు. జనగామలో ఉన్న యువతకు ఎన్ని ఉద్యోగులు ఇచ్చాడని, నిరుద్యోగులకు ఎమ్మెల్సీగా ఉన్న పల్లా ఉద్యోగ అవకాశాలు కల్పించకపోవడం సిగ్గుచేటన్నారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డి కబ్జాలు, బెదిరింపులు ఆయనకు ఉన్నటువంటి లక్ష్యం అని ఆరోపించారు. అలాంటి కబ్జాకోరును జనగామ ప్రజలు ఎప్పటికీ నమ్మరని అన్నారు. స్థానికంగా పల్లా రాజేశ్వర్‌రెడ్డికి జనగామలో పోటీచేసే అర్హత లేదన్నారు. జనగామలో ఉన్న భూములను ముత్తిరెడ్డి కబ్జా చేయడానికి తోడుగా పల్లా రాజేశ్వర్‌రెడ్డిని తీసుకవచ్చాడని ఎద్దేవాచేశారు. ఇలాంటి కబ్జా కోర్ పల్లా జనగామకు వచ్చి చేసేదేమీ లేదని విమర్శించారు. జనగామ ప్రాంతంలో ఒక డబుల్ బెడ్‌రూం ఇండ్ల పంపిణీ చేయని చేతకాని ప్రభుత్వం అన్నారు. కార్యక్రమంలో జనగామ అసెంబ్లీ కన్వీనర్ బల్ల శ్రీనివాస్, మండల అధ్యక్షుడు సద్దిసోమిరెడ్డి, సోషల్‌మీడియా కోకన్వీనర్ గద్దరాజు, జిల్లానాయకులు సంపత్, రవీంద్రచారి, సాంబయ్య, బాలరాజు పాల్గొన్నారు.

## బతుకమ్మ పాటల సంకలనం ఆవిష్కరణ

**బచ్చన్నపేట, అక్టోబరు 12 ప్రభాతవార్త :**

తెలంగాణ పూల పండుగ బతుకమ్మ సందర్భంగా తెలంగాణ ఆదర్శ పాఠశాల బచ్చన్నపేటకు చెందిన ఇంటర్మీడియట్ విద్యార్థులు బతుకమ్మ పాటలను సేకరించడం జరిగింది. వాటిని ఒక సంకలనంగా కూర్చి గురువారం ప్రార్థనా సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె.కృష్ణవేణి, ఉపాధ్యాయ బృందం విద్యార్థుల సమక్షంలో ఆవిష్కరించారు. ఈసందర్భంగా హెచ్ఎం కృష్ణవేణి మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడైనా పూలతో దేవుడిని పూజిస్తారు కానీ పూలనే దేవతగా భావించి పూజ చేసే విశిష్టమైన సంస్కృతి తెలంగాణ రాష్ట్రంలోనే ఉందని, ప్రకృతితో మమేకమై జరుపుకునే పూలపండుగ బతుకమ్మ అని వివరించారు.



## పార్టీ బలోపేతానికి ప్రతీ కార్యకర్త కృషిచేయాలి


**దేవరుప్పుల, అక్టోబరు 12 ప్రభాతవార్త :**



దేవరుప్పుల మండలం నల్లకుంట తండాకు చెందిన వివిధ పార్టీనాయకులు, కార్యకర్తలు జనగామ జిల్లాఎస్సీసెల్ అధ్యక్షుడు నల్లశ్రీరాములు, గ్రామశాఖ అధ్యక్షులు బానోతు శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఝాన్సీరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా ఝాన్సీరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ ఆరు గ్యారంటీలకు ప్రజలందరూ ఆకర్షితులై కాంగ్రెస్‌పార్టీలో చేరుతున్నారని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం ప్రతీ ఒక్క కాంగ్రెస్ కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు. గ్రామ ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చేతివృత్తి దారులకు ఆర్థికంగా చేయూత అందించే పథకం విశ్వకర్మ యోజన

**బచ్చన్నపేట, అక్టోబరు 12 ప్రభాతవార్త :**



చేతివృత్తులకు ఆర్థికంగా చేయూతను అందించే ఉద్దేశంతో ప్రధాని నరేంద్రమోడీ ప్రతిష్టాత్మకంగా తీసుకవచ్చిన ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం అని బీజేపీ జిల్లా అధ్యక్షుడు దశమంత్‌రెడ్డి అన్నారు. గురువారం బచ్చన్నపేట మండలం పోచన్నపేట గ్రామంలో మండల అధ్యక్షుడు సద్దిసోమిరెడ్డితో కలిసి ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం లబ్ధిదారుల నమోదు కార్యక్రమాన్ని జిల్లా అధ్యక్షుడు దశమంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జనగామ అసెంబ్లీ కన్వీనర్ బల్లశ్రీనివాస్, సోషల్‌మీడియా కోకన్వీనర్ గద్దరాజు, జిల్లానాయకులు సంపత్, రవీంద్రచారి, సాంబయ్య, బాలరాజు పాల్గొన్నారు.

## జడ్పీహైస్కూల్ ధర్మాపురంలో ముందస్తు బతుకమ్మ వేడుకలు

**దేవరుప్పుల, అక్టోబరు 12 ప్రభాతవార్త :**



దేవరుప్పుల మండల జడ్పీహైస్కూల్ ధర్మాపురంలో గురువారం పాఠశాల విద్యార్థులు చక్కగా పూలతో బతుకమ్మలను తయారుచేసి భక్తిశ్రద్ధలతో తెలంగాణలో అతిపెద్దదైన పూలపండుగ బతుకమ్మను వేడకగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యా యులు ఎం.ప్రభాకర్‌రెడ్డి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు శ్రావణ్‌కుమార్, శాంతికుమారి, మంజుల, సరిత, విజయ, ప్రణీత, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణకు సహకరించాలి

**-జడ్పీ సిఇఓ విజయలక్ష్మి**

*చిట్యాల, అక్టోబర్ 12, ప్రభాతవార్త*



ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు సజావుగా సాగడానికి వివిధ పార్టీల నాయకులు సహకరించాలని జడ్పీ సిఇఓ విజయలక్ష్మి, తాసీల్దార్ సుమన్‌లు అన్నారు. మండలకేంద్రంలోని తాసీల్దారన కార్యాలయంలో ఎన్నికల నియమావళి అమలుపై రాజకీయ నాయకులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు. ఈనెల 30వరకు 18సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు 6ఫామ్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 7వ ఫాం ద్వారా బదిలీ చేసుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. 80ఏండ్ల పైబడిన వృద్ధులకు బ్యాలెట్ ఓటు వేసే అవకాశం ఉంటుందని చెప్పారు. ఎన్నికల కోడ్ అమలు కోసం మూడు బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రశాంత వాతావరణంలో నూరు శాతం ఓటింగ్ జరిగేలా సహకరించాలని కోరారు. సమావేశంలో ఎంపిడిఓ రామయ్య, ఎంపిఓ రామకృష్ణ, ఎస్సై శాఖాన్, ఏఎస్ఐ మధుసూదన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, బిజెపి మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్, బిఆర్ఎస్ రైతుబంధు మండల కన్వీనర్ మడికొండ రవీందర్ రావు, సిపిఎం మండల కన్వీనర్ చింతల రజనీకర్, ఆర్ఐ రాజు, పోలీస్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, పంచాయతీ రాజ్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## వైతెపా పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థిగా దరఖాస్తు చేసుకున్న చింతకింది శ్రీహరి

*దేవరుప్పుల, అక్టోబరు 12 ప్రభాతవార్త :*



లోటస్‌పాండ్‌లో రాష్ట్ర అధికారప్రతినిధి పిట్ట రామ్‌రెడ్డికి వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా దేవరుప్పుల మండలం మన్‌పహాడ్ గ్రామానికిచెందిన వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది శ్రీహరి గురువారం దరఖాస్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కొడకండ్ల మండల వైతెపా అధ్యక్షుడు గుగులోతు వెంకన్న, పాలకుర్తి, మండలయూత్ అధ్యక్షుడు శ్రీను, గాంధీ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

*గణపురం, అక్టోబర్ 12, ప్రభాతవార్త*



మండలకేంద్రంలోని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలో బతుకమ్మ పండుగ వేడుకలను పాఠశాలలోని విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలకు బతుకమ్మను ఉద్దేశించి శుక్రవారం నుండి 13రోజుల పాటు సెలవులు ప్రకటించడంతో ఆదర్శ పాఠశాల, ఫ్రోబెల్, శ్రీనారాయణ, నేతాజీ, ఎంజిఎం పాఠశాలలోని విద్యార్థినీలు రంగురంగుల పూలతో బతుకమ్మను తయారు చేసి కోలాటాలతో, చప్పట్లతో, ఉయ్యాల పాటలతో బతుకమ్మ చరిత్రను, ప్రకృతి సౌందర్యాన్ని కీర్తిస్తూ ఉత్సాహం కేరింతలతో బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. ఈవేడుకల్లో మోడల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుమన్, ప్రయివేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, లాదళ కృష్ణ, అనిశెట్టి భానుచందర్, నేతాజీ సాంభయ్య, సతీష్, ఉపాధ్యాయురాళ్లు లావణ్య, చండీప్రియ, శోభారాణీ, మమత, ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలోని విద్యార్థినీలు పాల్గొన్నారు.

## ప్రకృతిని పూజించే పండుగ బతుకమ్మ

**-కేజిబివి ప్రిన్సిపాల్ శైలజ**

*మొగుళ్లపల్లి, అక్టోబర్ 12, ప్రభాతవార్త*

పువ్వులను పూజించే గొప్ప పండుగ బతుకమ్మ అని కేజిబివి పాఠశాల ప్రిన్సిపాల్ శైలజ అన్నారు. గురువారం మండలంలోని కొరికిశాల కేజిబివి పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి పాఠశాలలో ముందస్తుగా బతుకమ్మ వేడుకలను ఘనంగా నినిర్వహించారు. ఈసందర్భంగా బతుకమ్మలను పేర్చి సద్దుల బతుకమ్మకు తీసిపోని విధంగా ఆట,పాటలతో ఆడారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాలన శైలజ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## సెయింట్ ఆంథోని పాఠశాలలో బతుకమ్మ వేడుకలు

*వేలేరు అక్టోబర్ 12 ప్రభాతవార్త:*



మండలంలోని కరుణాపురం గ్రామంలో సెయింట్ ఆంథోని పాఠశాలల్లో గురువారం బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ పండుగను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక నిర్వహిస్తుండగా రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం నుండి సెలవులు ప్రకటించిన నేపథ్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల పర్యవేక్షణలో సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించేలా బతుకమ్మలను పేర్చి పాటలను పాడుతూ ఆనంద డోలికల్లో మునిగితేలారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ రాజారపు ప్రతాప్ పాఠశాల డైరెక్టర్ అనూష, కరస్పాండెంట్ ప్రభుదేవా, ప్రధానోపాధ్యాయులు సుధాకర్ సుధాకర్ రెడ్డి, సృజన్ కుమార్, అక్బర్, మధు, శ్రీకాంత్, ప్రవీణ్ ఉపాధ్యాయులు, రాధిక, దేవిక మంగ, శ్రీలత, శ్రీమతి, సంధ్య, స్వర్ణలత, శిష్మా, సంగీత, హేమిమ, సాయోద పర్వీన్, అజిర బీ, తదితర ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో విద్యార్థులు రంగుల దుస్తులు ధరించి బతుకమ్మలను పేర్చి ఆడి పాడారు.

## బిఆర్ఎస్‌కు ఓటు వేసి గెలిపించండి

**కార్పోరేటర్ జక్కుల రజిత వెంకటేశ్వర్లు**

*హసన్‌పర్తి అక్టోబర్ 12 ప్రభాతవార్త:*



రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బిఆరెస్ పార్టీకి ఓటు వేసి అధిక మెజారిటీతో వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ను గెలిపించాలని గురువారం 55వ డివిజన్ పరిధదిలోని కోమటిపల్లి గ్రామంలో ఇంటిటికి తిరుగుతూ కార్పొరేటర్ జక్కుల రజిత వెంకటేశ్వర్లు ప్రచారం నిర్వహించారు. స్థానిక పార్టీ కార్యకర్తలతో కలిసి గ్రామంలోని ప్రతీ వాడలో ఓట్లు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు రవి, సీనియర్ బాబు రావు, డివిజన్ ఎస్సి సెల్ అధ్యక్షులు నమిండ్ల రవీందర్, జిల్లా యూత్ నాయకులు నమిండ్ల అరుణ్, అరెపల్లి రాజు, గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగరాజు, అనిల్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ వస్తే సబ్బండ వర్గాలకు న్యాయం

*కొడకండ్ల, అక్టోబరు 12 ప్రభాతవార్త :*



మండలకేంద్రంలోని కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మండలపార్టీ అధ్యక్షుడు ధరావత్ సురేష్‌నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌పార్టీ నాయకుడు వెంగళరావు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే సబ్బండ వర్గాల నిరుపేదలకు న్యాయం జరుగుతుందని, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రేషన్‌షాపులలో 18రకాల వస్తువులు ఇస్తుందని, ఈ ఆరు గ్యారంటీ పథకాలు కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తాయని, కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందన్నారు. పార్టీ గెలుపుకోసం కార్యకర్తలు సైనికుడిలా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో సోమనర్సయ్య, రవీందర్, భిక్షపతి, వనం మోహన్, శ్రీవర్ణ, మార్గం రవీందర్, సోమేశ్వర్, రాజు, మహేందర్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ మండల కార్యాలయం పరిశీలించిన పల్లా

*బచ్చన్నపేట, అక్టోబరు 12 ప్రభాతవార్త :*



బచ్చన్న పేట మండలంలో నూతనంగా ఏర్పాటు చేసిన బీఆర్ఎస్‌పార్టీ మండల కార్యాల యాన్ని గురువారం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి సందర్శించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా రైతుబంధు అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి, మండలపార్టీ అధ్యక్షులు బొడిగం చంద్రారెడ్డి,మండల కోఆప్షన్ సభ్యులు మహ్మద్ షబ్బీర్, మండల యూత్ అధ్యక్షులు వడ్డేపల్లి ఉపేందర్‌రెడ్డి, ఆర్యవైశ్యసంఘం జనగామ జిల్లా యూత్ అధ్యక్షులు జిల్లా సందీప్‌కుమార్, కేసిరెడ్డపల్లి ఎంపీటీసీ వేణుగోపాల్, కట్కూరు గ్రామసర్పంచ్ ముసిని సునీత రాజు, పార్టీ నాయకులు పందిపెల్లి సిద్దిరాంరెడ్డి, ఈదులకంటి ప్రతాప్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు గంధమల్ల నరేందర్, వార్డుసభ్యులు కవ్వం కరుణాకర్‌రెడ్డి, కామెడి శ్రీనివాస్‌రెడ్డి, బొమ్మెన సందీప్, ఎండి.కైసర్, పిడుగుకనకయ్య, వల్లాద్రి జితేందర్‌రెడ్డి, గుర్రాల అనిల్‌రెడ్డి, రమేష్ పాల్గొన్నారు.

జయశంకర్ వార్త



భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# అభివృద్ధి ప్రధాత గండ్రకే మళ్లీ ఎమ్మెల్యే పట్టం

**జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్**

*భూపాలపల్లి, అక్టోబర్12, ప్రభాతవార్త*

నిరంతరం ప్రజల మధ్య ఉంటూ నియోజక వర్గంను అభివృద్ధి చేసిన గండ్ర వెంకటరమణారెడ్డికి తిరిగి ఓటర్లు పట్టం కడతారని జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, జిల్లా గౌడ సంఘాల జేఏసి చైర్మన్ బుర్ర రమేష్ అన్నారు. గురువారం పట్టణంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ తన రాజకీయ జీవితంలో ప్రజలకు సేవచేస్తూ ప్రజలు అభివృద్ధి చెందాలని వారి కష్ట సుఖాల్లో పాలుపంచుకుంటూ ముందుకు సాగుతున్నందున తిరిగి భారీ మెజార్టీతో గెలుపొందటం ఖాయమని అన్నారు. భూపాలపల్లి నియోజక వర్గ అభివృద్ధి కోసం కోట్లాది నిధులను తీసుకువచ్చి వివిధ అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందని, ప్రజల మధ్యన ఉంటున్న ప్రజామనిషి కనుకను సీఎం కేసీఆర్ గుర్తించి బిఆర్ఎస్ టికెట్‌ను కేటాయించారని అన్నారు. అభివృద్ధి గిట్టని కొంత



మంది రాజకీయ నాయకులు ఏ విధంగా నైనా తప్పుడు ప్రచారం చేయాలనే నెపంతో అనవసరపు ఆరోపణలు చేస్తున్నారని ఎవరు ఎన్ని ఆరోపణలు చేసినా జరిగిన అభివృద్ధి కళ్ల ముందు కనపడుతుందని అన్నారు. గతంలో భూపాలపల్లి నియోజక వర్గం ఏ విధంగా ఉందో గత 5 ఏళ్లలో ఎంత అభివృద్ధి జరిగిందో ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. గండ్ర వెంకటరమణారెడ్డి గెలుపు ఖాయమని తెలిసిన కొందరు సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేస్తున్నారని, తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, వారికి త్వరలో గుణపాఠం తప్పదని హెచ్చరించారు. భూపాలపల్లి పర్యటన సందర్భంగా కేటీఆర్ వచ్చిన క్రమంలో బహిరంగ సభకు స్వచ్ఛందంగా వచ్చిన ప్రజలను చూసి మిగతా రాజకీయ నాయకులకు మింగుడు పడటం లేదని, భారీ ఎత్తున తరలివచ్చిన ప్రజలను చూసి ఓడిపోతామనే భయం పట్టుకుందన్నారు. జీఎంఆర్ఎం ట్రస్ట్ ద్వారా నియోజక వర్గంలోని నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ కార్యక్రమాలను చేపట్టి వారికి ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించిన ఘనత గండ్ర వెంకటరమణారెడ్డికి దక్కుతుందన్నారు. నియోజక వర్గంలో ఎవరు ఎన్ని జిమ్మిక్కులు చేసినా అభివృద్ధి ప్రదాత గండ్ర వెంకటరమణారెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో ప్రజలు గెలిపించుటకు సిద్ధంగా ఉన్నారని బుర్ర రమేష్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## మహాసభలను విజయవంతం చేయాలి

*భూపాలపల్లి, అక్టోబర్12, ప్రభాతవార్త*

ఈనెల 15,16,17 తేదీలలో మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో జరిగే డీటీఎఫ్ 5వ మహాసభలను విజయవంతం చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి పి రమణారెడ్డి, తిరుపతి గురువారం విడుదల చేసిన ప్రకటనలో కోరారు. విద్యారంగం పెను సంక్షోభంలో ఉందని, ఇలాంటి మహాసభలు విద్యారంగ సంక్షోభంకు పరిష్కారం చూపే విధంగా దోహదపడతాయని అన్నారు. వ్యాపారీకరణ దోరణి నుండి విద్యారంగంను బయటకీ తీయటానికి ఇలాంటి సభలను ఉపయోగించుకోవాలని, విద్యార్థులు, మేధావులు , కార్మికులు, కర్షకులు మహాసభలను విజయవంతం చేయాలని కోరారు.

## అధికారంలోకి రాగానే పథకాలు అమలు

*భూపాలపల్లి, అక్టోబర్12, ప్రభాతవార్త*




కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆరు పథకాలను అమలు చేయటం జరుగుతుందని జయశంకర్ భూపాలపల్లి డీసీసీ అధ్యక్షుడు అయిత ప్రకాష్‌రెడ్డి అన్నారు. భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని 20వ వార్డులో పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్ ఆధ్వర్యంలో గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంకు డీసీసీ అధ్యక్షుడు అయిత ప్రకాష్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సోనియాగాంధీ విజయభేరి సభలో ఇచ్చిన ఆరు వాగ్దానాలు మహాలక్ష్మి, గృహలక్ష్మి, చేయూత, ఇండ్లు, యువవికాసం, రైతు భరోసా వంటి పథకాలను అధికారంలోకి రాగానే అమలు చేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు చల్లూరి మదు, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు బట్టు కర్ణాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి బుర్ర కొమురయ్య , 20వ వార్డు అధ్యక్షుడు నోముల నారాయణ, మంతెన సాంబయ్య, నంగావత్ ప్రభాకర్, ప్రతాప్, కిష్టయ్య, పిక్కల సారయ్య, షేక్ ఇజాజ్, ఐలవేని రమేష్, నగునూరి రజనీకాంత్, మట్టివాడ సురేష్, బదావత్ దిలిప్, అఖిల్, బీర్‌చంద్ పాల్గొన్నారు.

## న్యాయ సేవ సంస్థలో ఫిర్యాదు చేసిన పేద మహిళలు

*భూపాలపల్లి, అక్టోబర్12, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా న్యాయ సేవ సంస్థ కార్యదర్శికి భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలో కేటాయించిన డబుల్ బెడ్ రూం ఇండ్లలో అక్రమాలు జరిగాయని గురువారం పట్టణంకు చెందిన పేద మహిళలు ఫిర్యాదు చేశారు. పట్టణంకు చెందిన తిప్పల మాదవి, కొప్పుల రాజమణి, కాల్వ భాగ్యలక్ష్మి, సూరం శ్రీలత, అంతడుపుల సారయ్య, తుమ్మిటి సుష్మిల న్యాయ సేవ సంస్థలో భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలో కేటాయించిన డబుల్ బెడ్ రూం ఇండ్ల విషయంలో అక్రమాలు జరిగాయని, అనర్హులకు ఇండ్లు కేటాయించారని, అర్హులకు ఇవ్వలేదని, ఈ విషయంలో జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్‌పై విచారణ జరిపించి మాకు న్యాయం చేయాలని కోరారు.




## రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలి

*భూపాలపల్లిరూరల్, అక్టోబర్12, ప్రభాతవార్త*

హనుమకొండలో ఈనెల 17,18,19 తేదీలలో నిర్వహించే ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని జిల్లా కార్యదర్శి నేరేళ్ల జోసఫ్ కోరారు. గురువారం పట్టణంలోని రావినారాయణరెడ్డి భవన్‌లో ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేద మధ్య తరగతి విద్యార్థులకు చదువును దూరం చేస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్యను అందిస్తామని ప్రకటించి అమలు చేయటం లేదని ఆరోపించారు. స్కాలర్‌షిప్‌లను అందజేయటం లేదని, సంక్షేమ హాస్టల్స్‌ను పట్టించుకోవటం లేదన్నారు. ఇందులో భాగంగా మూడు రోజుల పాటు నిర్వహించే శిక్షణ తరగతులలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు రమేష్, పవన్, సాయి, చందు, వైష్ణవి, రక్షిత తదితరులు పాల్గొన్నారు.




## స్థానిక గిరిజనుల అభ్యర్థులకే సీఆర్టీ పోస్టులు ఇవ్వాలి

*భూపాలపల్లిరూరల్, అక్టోబర్12, ప్రభాతవార్త*

గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న పోస్టులను ఇతర జిల్లాల అభ్యర్థులతో కాకుండా స్థానిక అభ్యర్థులతో భర్తీ చేయాలని ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ, తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు కలెక్టర్ కార్యాలయంలో అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని ప్రస్తుత జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఆశ్రమ పాఠశాలల్లో ఖాళీ పోస్టులను స్థానికేతరులతో భర్తీ చేస్తూ స్థానిక అభ్యర్థులకు అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భూపాలపల్లి జిల్లాలో ఖాళీగా ఉన్న 8 పోస్టుల కోసం ఈ నెల 7 నుండి 10వ తారీఖు వరకు ధరఖాస్తు చేసుకోగా భూపాలపల్లి అభ్యర్థులకు కౌన్సిలింగ్ నిర్వహించలేదని, కనీసం సమాచారం సైతం ఇవ్వలేదన్నారు. స్థానికులకు అట్టి ఉద్యోగాలను ఇవ్వాలని నాయకులు గొరిగా కిరణ్‌కుమార్, పోలం రాజేందర్, పోలం చిన్న రాజేందర్, బెల్లంకొండ పోచయ్య డిమాండ్ చేశారు.

# కార్మిక పక్షాన పోరాటం చేస్తున్న బీఎంఎస్

**కేటికే 8వ గని మీటింగ్‌లో కీర్తిరెడ్డి**

*భూపాలపల్లి, అక్టోబర్12, ప్రభాతవార్త*

కార్మికుల సంక్షేమం, హక్కుల సాధన కోసం నిరంతరం బీఎంఎస్ పనిచేస్తుందని, వచ్చే సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో గెలిపించాలని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిరెడ్డి అన్నారు. భూపాలపల్లి ఏరియాలోని కేటికే 8వ గని ఆవరణలో సోమవారం సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ (బీఎంఎస్) పిట్ సెక్రటరి యూసుఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన గేట్ మీటింగ్‌లో కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. దేశంలోని బొగ్గు రంగంలో పనిచేస్తున్న కార్మికుల వేతన ఒప్పందం విషయంలో మెరుగైన వేజ్‌బోర్డు సాధించటం కోసం బీఎంఎస్ ఎంతో కృషి చేసిందని వెల్లడించారు. సింగరేణిలో సైతం బీఎంఎస్‌కు ఆదరణ పెరుగుతుందని అన్నారు. సింగరేణిలో అధికార పార్టీ రాజకీయ జోక్యంతో తల్లి సింగరేణి సంస్థను అమ్మటానికి సిద్ధపడిందని, ఇది చేతగాని యాజమాన్యం వల్ల కార్మికుల ఓట్లతో గెలిచిన టీబీజీకేఎస్



యూనియన్ అధికారుల వద్ద పైరవీ సంఘంగా మారిందని అన్నారు. గుర్తింపు సంఘం విధానాల మూలంగా సింగరేణి కార్మికుల ఆత్మగౌరవం దెబ్బతిందని, స్వరాష్ట్ర పాలనలో సింగరేణికి ఆర్థిక కష్టాలు వచ్చాయని, సింగరేణి సంస్థకు తెలంగాణ ప్రభుత్వం 24,750 కోట్ల బకాయిలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. సింగరేణి కార్మికులకు ఏరియర్స్ ప్రభుత్వ ఖజానా నుండి చెల్లించటం లేదని, కార్మికులు తమ రక్తాన్ని చెమటగా మార్చి భూగర్భం నుండి బొగ్గు వెలికి తీసి దేశానికి వెలుగులను ఇస్తుండగా సింగరేణి సంస్థకు ప్రతి ఏటా రాయల్టీ రూపంలో 14 వేల కోట్లను చెల్లిస్తుందని అన్నారు. 11వ వేతన ఒప్పందం 23 నెలల ఏరియర్స్‌ను తెలంగాణ ప్రభుత్వ ఖజానా నుండి ఇచ్చినట్లు ఎంఎల్‌సి కవిత ప్రకటించటం దురదృష్టకరమన్నారు. 11వ వేతన ఒప్పందం విషయంలో 19 శాతం మినిమం గ్యారెంటీ బెనిఫిట్, 25 శాతం అలవెన్సుల పెరుగుదల బీఎంఎస్ నాయకుల పోరాట ఫలితం అన్నారు. బొగ్గు గనుల ప్రవేటీకరణ విషయంలో స్పష్టత లేని కవిత సింగరేణి ఓపెన్‌కాస్టులలో బొగ్గు ఉత్పత్తిని కాంట్రాక్టర్లకు అప్పగించి, పర్మినెంట్ కార్మికుల ఉద్యోగ భద్రత లేకుండా చేస్తున్న విషయం కనబడటం లేదా అని ప్రశ్నించారు. ఈ సమావేశంలో బ్రాంచి వైస్ ప్రెసిడెంట్ అప్పాని శ్రీనివాస్, కార్యదర్శులు వెలబోయిన సుజేందర్, రాసకట్ల నర్సింగరావు, అల్లం శ్రీనివాస్, భాస్కర్, లక్ష్పతి, సుజేందర్, ఈర్ల సదానందం, రంగనాయకులు జనార్దన్, మల్లారెడ్డి, తాండ్ర మొగిలి, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ చెంతకు అసమ్మతి గళం-గులాబీ అసమ్మతి నేతలకు కేటీఆర్ విజ్ఞప్తి

### -సమస్యల పరిష్కారానికి అభయం



*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:*

ఇల్లెందు నియోజకవర్గం గులాభీ పార్టీలో గత కొంతకాలంగా కొనసాగుతున్న అసమ్మతి ముఖ్యమంత్రి దృష్టికి సైతం వెళ్లడం వెంటనే మాట్లాడాలంటూ ఎంపీ కవితకు సీఎం సూచించడంతో అసమ్మతి నేతలను గురువారం మంత్రి కేటీఆర్ వద్దకు తీసుకెళ్లారు. మంత్రి కేటీఆర్‌తోపాటు మంత్రి సత్యవతి రాథోడ్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎంపీ కవిత అసమ్మతి నేతలతో సమావేశమయ్యారు. అసమ్మతికి సంబందించిన విషయాలను, ఎదుర్కొంటున్న ఇబ్బందులను మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలను విన్న మంత్రి ప్రస్తుతం ఎన్నికలు సమీపిస్తున్న వేళ అసమ్మతి సరికాదని నియోజకవర్గంలో ఇప్పటికే అసమ్మతిపై ప్రజలు చర్చించుకుంటున్న నేపథ్యంలో పార్టీకి తీవ్ర నష్టం వాటిల్లే అకాశం లేకపోలేదని కేటీఆర్ చెప్పినట్లు సమాచారం. సమస్యలేవైనా ఉంటే తానే స్వయంగా పరిష్కరిస్తానని పార్టీ గెలుపుకోసం కలసికట్టుగా పనిచేయాలని సూచించినట్లు సమాచారం. ఎన్నికలకు సమయం తక్కువగా ఉండటం సీఎం కేసీఆర్ సైతం ఇల్లెందులో పర్యటించనున్న నేపథ్యంలో అసమ్మతి గళం వినిపించడం సరికాదని పేర్కొన్నట్లు తెలుస్తోంది. సీఎం దృష్టిలో సైతం ఇల్లెందు అసమ్మతి నేతలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు ఉన్నాయని ఎవ్వరూ భేషజాలాలకు పోకుండా ప్రస్తుతం పార్టీ ప్రతిష్టకోసం వచ్చే ఎన్నికల్లో గులాబీ జెండా ఎగిరేలా ఐక్యంగా కృషిచేయాలని పేర్కొన్నారు. వర్గపోరుతో పార్టీకి వచ్చే ఎన్నికల్లో నష్టం వాటిల్లితే ప్రతిపక్షాలు లాభపడుతాయని కాబట్టి ఆదిశగా ఏ నాయకుడు అడుగులు వేయొద్దని అన్నారు. కేటీఆర్ అభయంతో అసమ్మతి నేతలు పార్టీ గెలుపుకు కృషి చేస్తామని మాట ఇచ్చినట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా ఇన్ని రోజులు అసమ్మతి గళాన్ని వినిపించిన నేతలు పార్టీ గెలుపుకు ఏ స్థాయిలో కృషి చేస్తారో వేచి చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# మార్గదర్శినిలో సంబురంగా బతుకమ్మ వేడుకలు

### -విద్యార్థినులను ఆశీర్వదించిన పాఠశాల యాజమాన్యం





*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:*

ఇల్లెందు పట్టణంలో రెండు రోజుల ముందే బతుకమ్మ వేడుకలతో చిన్నరులు సంబురంగా పాల్గొన్నారు. పట్టణంలోని మార్గదర్శిని గ్రూప్ఆఫ్ స్కూల్స్ లో పాఠశాలకు దసరా సెలవులు కావడంతో బతుకమ్మ వేడుకలను నిర్వహిం చారు. వేడుకల సందర్భంగా పాఠశాల యాజమాన్యం పురపాలక ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు విద్యార్థినులకు బతుకమ్మ, దసరా శుభాకాంక్షలను తెలియజేసి ఆశీర్వదించారు. డైరెక్టర్లు యాదగిరి రాంబాబు, ఆర్వపల్లి రాధాకృష్ణ పూజాకార్యక్రమాలను నిర్వహించి వేడుకలను ప్రారంభించారు. వేడుకల్లో బాగంగా విద్యార్థినులు తీరొక్క రంగులతో బతుకమ్మలను ఇంటివద్ద పేర్చుకుని పాఠశాలలకు తీసుకొచ్చారు. తెలంగాణ సాంప్రదాయం ఉట్టిపడేలా విద్యార్థినులు దుస్తులను ధరించి ఎంతో సంతోషంగా బతుకమ్మ పాటలను పాడుతూ కోలాటాలతో నృత్యం చేస్తూ రోజంతా సంబురంగా గడిపారు. విద్యార్థినులతో పాటు టీచర్లు సైతం బతుకమ్మ ఆటపాటలతో మునిగితేలారు. ఈ సందర్భంగా విద్యార్థినులు తోటి స్నేహితులతో కలిసి పాఠశాలలో బతుకమ్మ ఆడటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఓభళ్లోజు వెంకన్న, కంది గోపి, కోటి, షాహేదా, విజయశ్రీ పాల్గొన్నారు.

# తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కార్ రాబోతుంది: కేంద్ర మంత్రి బిఎల్ వర్మ



*ఇల్లందు,అర్బన్,ఆక్టోబర్12,ప్రబాతవార్త:*

డిశంబర్ 3 తరువాత తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కార్ పాలన సాగించనున్నట్లు కేంద్ర ఈశాన్యరాష్ట్రల శాఖ మంత్రి బిఎల్ వర్మా అన్నారు.గురువవారం నూతనంగ ప్రారంభించిన ఎన్నికల కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణలోకుటుంబపాలన కొనసాగుతుందన్నారు.బిఆర్ఎస్‌కు ఓటు వేస్తే కాంగ్రెస్‌కు వేసినట్టే అన్నారు.కేంద్ర ప్రభుత్వం అములు చేస్తున్న సంక్షేమ పథకాలనుతెలంగాణ ప్రభుత్వం అమలు చేయకుండా బిజేపిని బదనాం చేస్తుందన్నారు.తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా అవినీతిలో కూరకపోయిందన్నారు. తెలంగాణరైతాంగానికి కేంద్రం చేయుత నందిస్తుంటే బిఆర్ఎస్ నిందించటం వారి విజ్ఞతకే వదిలేస్తున్నట్లు తెలిపారు.ఎవరు ఎన్ని ఎత్తుగడలు వేసిన తెలంగాణలో

బిజేపి జెండా ఎగరటం కాయమన్నారు. ఇదిఇలా ఉండగ ప్రెస్ మీట్‌కు ముందుల్లందులో పర్యటించిన అయన మహబుబాద్ క్రాస్ రోడ్డు వద్ద ఉన్న ఆంజనేయుస్వామి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం బిజేపి మండల ప్రధాన కార్యాదర్శి బట్టు రమేష్ ఇంట్లో ఏర్పాటు చేసిన ఆల్పా హర విందులో పాల్గొన్నారు.ఈ కార్యక్రమం అనంతరంగోవింద్ పెంటర్‌లో ఏర్పాటు చేసిన ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభించారు.ఈ సమావేశంలో బిజేపి రాష్ట్ర కార్యదర్శి ఉమారాణి,జిల్లా అధ్యక్షుడు నాల్ల సోమసుందర్, రుక్మారావు,నియోజకవర్గ ఇంచార్జ్ బాలాగాని గోపీ,వెంకటనారాయణరెడ్డి,శ్రీనివాస్‌రెడ్డి,మాజీ ఎమ్మెల్యే ఊకే అబ్బాయ్యా,లక్కినేని సురేందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గడపగడపకు సంక్షేమ పథకాలు వివరించాలి

### భారీ మోజారీ లక్ష్యంగా పని చేయాలి

### వైరా బిఆర్ఎస్ అభ్యర్ధి మదన్‌లాల్





*కారేపల్లి, అక్టోబర్ 12, ప్రభాతవార్త :*

బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలను గడపగడపకు కార్యకర్తలు వెళఙ్ళ విస్తృతంగా ప్రచారం చేయాలని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వైరా మాజీ ఎమ్మెల్యే భానోత్ మధన్‌లాల్ గురువారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా సింగరేణి మండలం వైఎస్ఆర్ గార్డెన్ యందు మండల టీఆర్ఎస్ పార్టీ అద్యక్షుడు పెదపోయిన ఉమాశంకర్ అధ్యక్షతన కార్యకర్తలు బూత్ కమిటీ సభ్యులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని భారి మెజార్టీయే లక్ష్యంగా పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్ళాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో అమలవుతున్న పథకాలు దేశంలో ఎక్కడా అమలు కావట్లేదన్నారు. ఎన్నికలకు సంబంధించి త్వరలో అధినేత కేసీఆర్ కీలకమైన పథకాలు ప్రకటించబోతున్నారన్నారు. కేసీఆర్ ఆదేశాల ప్రకారం ఒక్కో బూత్‌లో 5గురు సభ్యులు, ముఖ్యమైన నాయకులు ఒక్కొక్కరు 100ఓట్లను సమకూర్చేందుకు కష్టపడి పనిచేయాలని సూచించారు. కారేపల్లి మండలం నుంచి అత్యదిక మెజార్టీ తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో జగన్‌నాయక్, సత్యనారాయణ, పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

# ఎన్నికల నిబంధనలు పాటించాలి

*మరిపెడ, అక్టోబర్12, ప్రభాతవార్త*



రాష్ట్ర ఎన్నికల కమీషనర్ ఎన్నికల షెడ్యుల్‌ను ప్రకటించినందున ప్రతి ఒక్కరు ఎన్నికల కోడ్‌కు లోబడి తమ విధులను నిర్వహించాలని మరిపెడ సిఐ రాజు అన్నారు. గురువారం సిఐ తన కార్యాలయంలో మాట్లాడుతూ.. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున రాజకీయపరమైన సభలు, సమావేశాలు అనుమతి లేకుండా నిర్వహించోద్దన్నారు. మరిపెడ సర్కిల్ పరిధిలోని వివిధ రాజకీయ నాయకుల పార్టీల ఫ్లెక్సీలు, రాతలు తొలగించడం జరుగుతుందని అన్నారు. రాత్రి 10గంటల నుండి ఉదయం 6గంటల వరకు ఎలాంటి మైకులు, డిజెలు, ప్రచార రధాలు ఉపయోగించరాదన్నారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు అన్నిరాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని కోరారు. ఆయన వెంట ఎస్సైలు పవన్‌కుమార్, ఎం.డి మౌలాన, జీనోత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# యువతను విస్మరిస్తే దేశ భవిష్యత్తు అంధకారమే



*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, అక్టోబర్12, ప్రభాతవార్త*

యువతను విస్మరిస్తే దేశ భవిష్యత్తు అంధకారంలో పడిపోతుందని ప్రజాకవి జయరాజు హెచ్చరించారు. గురువారం జిల్లాకేంద్రంలో ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కె.కాశీనాథ్ అధ్యక్షతన జరిగిన 8వ మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. దేశ సంపద సృష్టిలో యువత శక్తిసామర్థ్యాలు కీలకమైనవన్నారు. దేశంలోని యువతను మద్యం, మత్తు పదార్థాలకు బానిసలుగా చేసి యువత శక్తిసామర్థ్యాలను నిర్వీర్యం చేస్తూ మద్యం, మత్తుపదార్థాల ద్వారా వచ్చిన ఆదాయ వనరులను అభివృద్ధి అని చెప్పుకోవడం ఎంతవరకు సమంజసం అన్నారు. నేటి విద్యార్థి యువత జాతీయ ఉద్యమ వీరులు భగత్‌సింగ్, ఆజాద్, అల్లూరిల స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ బహిరంగ సభలో సిపిఐ ఎం.ఎల్ ప్రజాపంథ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.హన్మేష్, పివైఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.ప్రదీప్, పిఓడబ్ల్యూ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి చంద్ర అరుణ, కొత్తపల్లి రవి, అజయ్, ఈశ్వర్, కిషన్, రాకేష్, పైండ్ల యాకయ్య, కందాల రంగయ్య, ఇరుగు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# అర్చకులు లక్ష్మినారాయణకు జ్యోతిష్యరత్న



*మహబూబాబాద్, అక్టోబర్12, ప్రభాతవార్త*

మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలో వేణుగోపాలస్వామి ఆలయ అర్చకులు లక్ష్మినారాయణ చార్యులకు ఇటీవల హైద్రాబాద్‌లో విశ్వశాంతి జ్యోతిష్య విజ్ఞాన కేంద్రం వారు జ్యోతిష్యరత్న అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా గురువారం పట్టణ మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి , బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మార్నేని వెంకన్నలు ఆయనను శాలువాతో సత్కరించి అభినందించారు. మున్ముంది మరిన్ని అవార్డులు అందుకొని మానుకోట కీర్తిని చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో చిట్యాల జానార్ధన్, కర్పూరపు గోపి, డౌలాగర్ శంకర్ తదితరులు ఉన్నారు.

## ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి : ఎమ్మార్పీఎస్

*నెల్లికుదురు,అక్టోబర్ 12, ప్రభాతవార్త*



వచ్చే శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ ఏ,బి,సి,డి వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదింపచేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు బిర్రు యాకయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు తూళ్ళ వెంకన్న అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసి ఆయన మాట్లాడుతూ....మంద క్రిష్టమాదిగ చేస్తున్న అలంపూర్ నుండి హైద్రబాద్ విశ్వరూప పాదయాత్రకు మద్దతుగా తర్వలో గ్రామగ్రామాన విశ్వరూప మహాబైక్ ర్యాలీలను నిర్వహించి,నవంబర్ 7న జరిగే మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని కోరుతూ ఈ నెల 26,27,28,29 తేదిల్లో బైక్ ర్యాలీని నిర్వహిస్తామని,30న నిర్వహించే సభకు మాదిగలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి జెల్ల వెంకటేష్,నాయకులు దండంపల్లి సైదులు, జిల్లా నాయకులు ఇసంపెల్లి సైదులు,మాజీ సర్పంచ్ కడారి ఐలయ్య,సీనియర్ నాయకుఎలు విసంపెల్లి మల్లయ్య,ఎడ్ల ఆగయ్య తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారి వైద్యానికి ఉపాద్యాయుల సహాయం

*నర్సింహులపేట,అక్టోబర్ 12, ప్రభాతవార్త*



మండల విద్యావనరుల కేంద్రంలో ఎంఐఎస్ కోఆర్డీనేటర్గా విదులు నిర్వర్తిస్తున్న లక్ష్మిరమేష్ దంపతుల కుమారుడు తలసిసేయ వ్యాదితో బాదపడ్తుండగా తమ కుమారుని ఆరోగ్యం కోసం దాతలు ముందుకొచ్చి ఆదుకోవాలని కుటుంబ సభ్యులు ఇచ్చిన పిలుపు మేరకు గురువారం మండల పిఆర్టియు మండల శాఖ ఆధ్వర్యంలో వైద్య ఖర్చుల నిమిత్తం రూ.41వేలను కుటుంబ సభ్యులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు మండల శాఖ అధ్యక్షులు ఎర్ర పూర్ణచందర్,ప్రధాన కార్యదర్శి సంజీవ,శ్రీనివాస్రెడ్డి,మోహన్రెడ్డి,ప్రసాద్రాజ్,రామ్ చందర్, కరుణాకర్, శ్రీకాంత్,సిఆర్పిలు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తల కష్టసుఖాల్లో అండగా ఉంటా

*నర్సింహులపేట,అక్టోబర్ 12, ప్రభాతవార్త*

కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కార్యకర్తల కష్టసుఖాల్లో అండగా ఉంటామని పార్టీ డోర్నకల్ నియోజకవర్గ ఇంచార్జీ డాక్టర్ రామచంద్రునాయక్ అన్నారు.గురువారం మండలంలోని బంజరకు చెందన వెన్నం లింగారెడ్డి(90)అనారోగ్యంతో మృతి చెందటంతో వారి కుటుంబాన్ని స్థానిక నాయకులతో కలిసి పరమార్శించి,ప్రగాడ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు జినుకల రమేష్, పార్టీ నాయకులు వెన్నం రవీందర్రెడ్డి, రఘునందన్రెడ్డి, రజినీకాంత్, పెద్దనాగారం స్టేజీ సర్పంచ్ బొబ్బ సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబురాలు

*నర్సింహులపేట,అక్టోబర్ 12, ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని మోడల్స్కూల్లో గురువారం బతుకమ్మ సంబురాలను పురస్కరించకుని ప్రిన్సిపాల్ ఆనందబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాంప్రదాయానికి ప్రతీక బతుకమ్మ

*తొర్రూరు,అక్టోబర్ 12,ప్రభాతవార్త*

పట్టణంలోని సిద్ధార్థ హై స్కూల్లో శుక్రవారం ముందస్తుగా బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు.తీరొక్క పూలను తీసుకువచ్చి తీరు తీరుగా పేర్చి ఉపాధ్యాయునిలు,విద్యార్థులు బతుకమ్మ పాటలతో కోలాటాలు వేస్తూ ఉత్సహంగా నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ ముత్తినేని సోమేశ్వర రావు,పాఠశాల కరస్పాండెంట్ ముత్తినేని జయప్రకాష్ మాట్లాడుతూ విద్యార్థులకు సాంప్రదాయాలు పండుగలకు పట్ల ఇలాంటి కార్యక్రమాలు చేపడుతూ క్రమశిక్షణతో విద్యా బుద్దులు నేర్పించడం జరుగుతుందని అన్నారు. ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు కే మంజుల,విజయలక్ష్మి,పి కవిత,జై కల్పన, కోమల,శారద,కృష్ణవేణి,ఎల్లా గౌడ్,ప్రభాకర్,రాజు,కుమరస్వామి తదితర ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరికలు

*ఇనుగుర్తి,అక్టోబర్ 12, ప్రభాతవార్త*



మండల కేంద్రానికి చెందిన బిజేపి మైనార్టీసెల్ మండల అధ్యక్షులు ఎండి రహీంతోపాటు గడ్డం శ్రీకాంత్తో సహా 50మంది బిజేపి,కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు గురువారం స్థానిక ఎమ్మెల్యే శంకర్నాయక్ సమక్షంలో మహబూద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పార్టీలో చేరారు.పార్టీలో చేరిన వారిలో వనం సంపత్,పి పవన్,కె రాకేష్,రాజు, రాకేష్,శ్రీధర్,బి శ్రీకాంత్,సందీఫ్,సాంబరాజు,హర్షవర్ధన్,ఎండి రజాక్, ఎండి ఆసీఫ్,ఆదిత్య,గణేష్,ఇర్ఫాన్,రోహిత్,మహేష్తోపాటు పలువురు చేరిన వారిలో ఉన్నారు. స్దానిక సర్పంచ్ దార్ల రాంమూర్తి, కేసముద్రం పిఏసిఎస్ చైర్మెన్ దీకొండ వెంకన్న,ఎంపిటీసి పింగిలి రజితశ్రీనివాస్,గ్రామపార్టీ అధ్యక్షులు చంద్రయ్య,గండు నాగన్న, సర్పంచ్ బానోతు రామన్న,శ్రీనివాస్,దార్ల బాస్కర్ తదతరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్లోకి చేరికలు

*పెద్దవంగర, అక్టోబర్12, ప్రభాతవార్త*



మండలంలోని చిన్నవంగర గ్రామానికి చెందిన పిఏసిఎస్ వైస్ చైర్మన్ ఉపేందర్రెడ్డి, పొచంపల్లి గ్రామానికి చెందిన పిఏసిఎస్ డైరెక్టర్ కుందూరు కుమారస్వామితోపాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్లో చేరారు. పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్పార్టీ గెలుపుకోసం ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయలన్నారు. అధికార పార్టీ భయబ్రాంతులకు గురిచేసినా భయపడవద్దని మీకు అండగా మేము ఉన్నామని భారోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాకనాటి రామకృష్ణారెడ్డి, యాసారపు రవి తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## జడ్పిఎచ్ఎస్లో బతుకమ్మ సంబురాలు

*ఇనుగుర్తి,అక్టోబర్ 12, ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని జడ్పిఎచ్ఎస్లో గురువారం బతుకమ్మ సంబురాలను పాఠశాల ఎచ్ఎం రూపరాణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పాఠశాల అద్యాపకులు శిరిష,పిఈటి కొమ్ము రాజేందర్, యాకయ్య, ప్రవీణ్, కుమారస్వామి, యాకయ్య, నారాయణ, కిషన్, సమ్మిరెడ్డి, దేవేందర్,యాదగిరి,సురేందర్,సతీష్ పాల్గొన్నారు.

## డిఎంఅండ్హెచ్ఓను కలసిన టిఎన్జీవో నాయకులు

*భూపాలపల్లి, అక్టోబర్12, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిగా భాద్యతలు తీసుకున్న డాక్టర్ మదుసూదన్ను గురువారం టిఎన్జీవో సంఘం జిల్లా అద్యక్షుడు బూరుగు రవి ఆద్వర్యంలో మర్యాద పూర్వకంగా కలసి శాలువా కప్పి పుష్పగుచ్చం అందజేశారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి దశరథ్, నాయకులు దినేష్, రావుల శ్యాంప్రసాద్, సూపరెండెంట్ వేణు, గోపిక్రిష్ణ, రాజు, విజయ్, డీఈఎంఓ శ్రీదేవి పాల్గొన్నారు.

## లక్ష్యం సోసైటి ఆధ్వర్యంలో మిల్లెట్స్ తయారీ

*పెద్దవంగర, అక్టోబర్12, ప్రభాతవార్త*

మండలకేంద్రంలో లక్ష్యం సోసైటి ఆర్గనైజేషన్ సీఈవో లత ఆధ్వర్యంలో చిరుధాన్యాల ఉత్పత్తుల తయారీ మిల్లెట్ మిషన్లను నాబార్డ్ ఏజిఎం చంద్రశేఖర్, ఎస్బిఐ మేనేజర్ కుమారస్వామితో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నాబార్డు సహకారంతో పెద్దవంగర, చిట్యాల, వడ్డెకొత్తపల్లి స్వయం సహాయక సంఘాల మహిళలకు మిల్లెట్లతో వివిధ రకాల ప్రొడక్ట్ల తయారీ విధానంపై ఆరు నెలలపాటు శిక్షణ ఇచ్చి వాటిని మార్కెటింగ్ చేయుటకు నాలుగరకాల మిషన్లను ఇవ్వడం జరిగిందన్నారు. పిల్లలు, పెద్దలు అందరు ఆరోగ్యవంతులుగా ఉండాలంటే మిల్లెట్స్ను సరైన పద్ధతుల్లో తయారుచేయాలన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళల అభివృద్ధికొరకు లక్ష్యం సోసైటి సీఈవో లత కష్టపడి ముందుకు తీసుకెళ్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్వయం సహాయ సంఘాల మహిళలు పాల్గొన్నారు.



# పాఠశాలల్లో బతుకమ్మ సంబురాల సందడి





**గూడూరు, అక్టోబర్ 12, ప్రభాతవార్త**

పండుగ రాకముందే బతుకమ్మ సందడి మొదలైంది. బతుకమ్మ పాటలు, నృత్యాలు, కోలాటాలతో మండలంలోని పాఠశాలల ప్రాంగణాలు గురువారం రోజు మారు మ్రోగిపోయాయి. ఈనెల 13 నుండి ప్రభుత్వం విద్యా సంస్థలకు దసరా సెలవులు ప్రకటించడంతో చివరి పనిదినమైన గురువారం మండలంలోని పలు ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలల్లో బతుకమ్మ వేడుక సందడి చోటు చేసుకుంది. ఇటీవల కొన్ని సంవత్సరాలుగా దసరా సెలవుల ప్రారంభానికి ముందు పాఠశాలల్లో "బడిబతుకమ్మ పేరుతో బతుకమ్మ వేడుక జరుపుకోవడం ఆనవాయితీగా మారింది." ఇదే క్రమంలో గురువారం కూడా మండలంలోని పాఠశాలల ప్రాంగణాల్లో విద్యార్థులు పూల బతుకమ్మలతో సందడి చేసారు. ప్రతి నిత్యం పుస్తకాల బ్యాగులతో వెళ్లే విద్యార్థులు (బాలికలు) గురువారం తీరొక్క పూలతో చేసిన బతుకమ్మలను చేత పట్టుకొని వెళ్లారు. పాఠాలకు బదులు బతుకమ్మ పాటలు పాడారు. డిజె పాటలు పెట్టుకొని నృత్యాలు, కోలాటాలు వేసారు. విద్యార్థులతో పాటు పలు చోట్ల ఉపాధ్యాయులు కూడా ఈ వేడుకలో జతకూడారు. విద్యార్థులతో కలిసి కాళ్లు కలిపారు. కోలాటలు వేసారు. నృత్యాలు చేసారు. గూడూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఉన్నత పాఠశాలల ప్రాంగణాలు గురువారం బతుకమ్మ వేడుకకు వేదికలుగా మారాయి. అదే విధంగా మండలంలోని మట్టెవాడ, రాజనపల్లి గ్రామాలతో పాటు పలు గ్రామాల్లోని పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా బతుకమ్మ వేడుకలు జరుపుకున్నారు. పరస్పరం పండుగ శుభాకాంక్షలు తెలుపుకొని పాఠశాలలను వీడి వెళ్లిపోయారు. వసతిగృహాలు, గురుకులాలు, ఆశ్రమ పాఠశాలల నుండి తమ పిల్లలను తీసుకువెళ్లడం కోసం తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు రావడంతో ఆయా విద్యా సంస్థల వద్ద గురువారం సందడి కనిపించింది.




## రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలి



**గంగారం, అక్టోబర్ 12, ప్రభాతవార్త**

ఈనెల 15 నుండి మూడు రోజుల పాటు మహబూబ్‌నగర్ జిల్లాలో నిర్వహించనున్న డిటిఎఫ్ ఆధ్వర్యంలో ఐదవ విద్యా వైజ్ఞానిక రజతోత్సవ మహాసభలను ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు ముడిగ రాంచందర్ విజ్ఞప్తి చేసారు. ఈమేరకు గురువారం మండల కేంద్రంలోని బాలికల ఆశ్రమ హైస్కూల్ ప్రాంగణంలో నిర్వహించిన సమావేశంలో మహాసభల వాల్‌పోస్టర్లను డిటిఎఫ్ ప్రతినిధులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎహెచ్ఎస్ హెచ్ఎం ఎస్ యాకలక్ష్మి, సిద్దబోయిన నర్సయ్య, ముడిగ సుధాకర్, యం గిరిబాబు, మోకాళ్ల సమ్మయ్య, సోలం నర్సింహారావు, జెజ్జరి లక్ష్మినర్సు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# దసరా వేడుకకు విరాళాల సేకరణ



**గూడూరు, అక్టోబర్ 12, ప్రభాతవార్త**

గూడూరు దసరా వేడుకలను ఈ సంవత్సరం కూడా ఘనంగా నిర్వహించేందుకు నిర్వాహకులు తమ కార్యాచరణను ప్రారంభించారు. వేడుక నిర్వహణకు ఆర్థిక పరమైన వనరుల సేకరణ ప్రధానమైనది కావడంతో తొలుత విరాళాల సేకరణకు గురువారం శ్రీకారం చుట్టారు. మండల ప్రజలనే కాకుండా వివిధ ప్రాంతాల నుండి వచ్చే వారిని కూడా ఎంతో ఆకట్టుకునే విధంగా గూడూరులో ప్రతి సంవత్సరం దసరా వేడుకలు నిర్వహిస్తారు. ఇక్కడి అంగడి మైదానాన్ని ఇందుకు వేదికగా ఏర్పాటు చేసుకొని రావణ సంహార కార్యక్రమాన్ని కన్నుల పండుగగా నిర్వహించడం అనేక సంవత్సరాలుగా ఆనవాయితిగా వస్తున్నది. కోవిడ్ ప్రభావంతో మధ్యలో ఒక సంవత్సరం మాత్రం ఈ వేడుకకు బ్రేక్ పడగా మిగతా సంవత్సరాల్లో యేటేటా ఏమాత్రం తగ్గకుండా ఈ వేడుకలను నిర్వహిస్తు వస్తున్నారు. హిందు ఉత్సవ సమితి, గ్రామ పంచాయతి సంయుక్త ఆధ్వర్యంలో దసరా వేడుకలను నిర్వహిస్తున్నారు. కాగా ఈ సంవత్సరం కూడా గత వేడుకలకు ఏమాత్రం తీసిపోకుండా రావణ సంహార ఘట్టాన్ని ఘనంగా నిర్వహించేందుకు రెండు రోజుల క్రితం సమావేశమైన నిర్వాహకులు ఆ దిశగా కార్యాచరణ రూపొందించుకున్నారు. ఎవరి భాధ్యతలు వారు పంచుకొని వాటిని పూర్తి చేసే క్రమంలో ప్రయత్నాలు ప్రారంభించారు. ఇందులో భాగంగా గురువారం విరాళాల సేకరణ ప్రారంభించగా స్వరాజ్ డీలర్ ఏపూరు శ్రావణ్‌కుమార్‌రెడ్డి (రూ.25వేలు), శివాలయ చైర్మన్ డాక్టర్ రవీందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ మోతీలాల్, చెల్పూరి శ్రీశైలంలు తమ తొలి విరాళాలను అందజేసారు. ఇదే స్పూర్తితో దాతలు సహకరించాలని, దసరా వేడుకలను ఘనంగా నిర్వహించడానికి తమ వంతు చేయూతనివ్వాలని నిర్వాహకులు కోరుతున్నారు.

## బిఆర్ఎస్ మైనారిటీ విభాగం పట్టణ కమిటి



**కేసముద్రం, అక్టోబర్ 12, ప్రభాతవార్త**

బిఆర్ఎస్ పార్టీ ముస్లిం మైనారిటీ విభాగం పట్టణ శాఖ నూతన కార్యవర్గ ఎన్నిక గురువారం కేసముద్రంలో చేపట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న ఎంపిపి ఓలం చంద్రమోహన్ మాట్లాడుతూ రాష్ట్రంలోని కెసిఆర్ ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నదన్నారు. మైనారిటీలందరు ఏకాభిప్రాయంతో బిఆర్ఎస్‌పార్టీని ఆశీర్వదించాలన్నారు. మైనారిటీ పట్టణ కమిటిని ఎంపిపి సమక్షంలో ప్రకటించారు. అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా ఎండి గఫార్, జలాల్ షరీఫ్, వర్కింగ్ ప్రసిడెంట్‌గా ఎండి మైనొద్దీన్, ప్రధాన కార్యదర్శిగా ఎండి మదార్‌సాబ్, కార్యదర్శులుగా ఎండి చాంద్‌పాషా, ఎస్‌కె యాకుబ్‌పాషా, కోషాధికారిగా అంకుస్‌అలీ, సభ్యులుగా మరో పద్నాలుగు మందిని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు నజీర్‌అహ్మద్, తరాల వీరేష్, వెంకన్న, నజ్జు, కొమ్మాలు, సాయి, దేవేందర్ పాల్గొన్నారు.

# ధరణి పోర్టల్‌ను రద్దు చేస్తాం

### ములుగు ఎమ్మెల్యే సీతక్క
### కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**కొత్తగూడ అక్టోబర్ 12 ప్రభాతవార్త**

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ధరణి పోర్టల్‌ను రద్దు చేస్తామని, పోడుభూములకు శాశ్వత పట్టాలు ఇస్తామని ఎమ్మెల్యే సీతక్క వెల్లడించారు. కొత్తగూడ మండలం కోనాపురం, గుండం, తాటివారివేంపల్లిలో గురువారం సీతక్క పర్యటించారు. ఈసందర్భంగా సీతక్క మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మహిళలకు ఉచిత బస్ సౌకర్యంతో పాటు నెలకు 25వందల రూపాయలు అందిస్తామన్నారు. రూ.5వందలకే గ్యాస్ సిలిండర్ ఇస్తామన్నారు. రూ.12 లక్షలతో గిరిజనులకు గిరిజన బంధు, దళితులకు దళితబంధు అందిస్తామన్నారు. ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి రూ.5 లక్షలు, దళిత, గిరిజనులకు రూ.6 లక్షలు ఇస్తామని పేర్కొన్నారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. పార్టీలతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. మండలంలోని కోనాపురంలో 50 కుటుంబాలు, గుంజేడులో 3 కుటుంబాలు, తాటివారి వేంపల్లిలో 12 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీ నుండి సీతక్క సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కోనాపురంలో బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు కడారి భాస్కర్ రెడ్డి, వార్డ్ మెంబర్ ఆలూరి సుధాకర్, తాటివారివేంపల్లిలో వార్డ్ మెంబర్ తాటి కొమ్మయ్య, తాటి సరళ, గుంజేడుకు చెందిన బెల్లి సుధాకర్‌ల ఆధ్వర్యంలో ఆయా గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. సీతక్క తన పర్యటనలో భాగంగా గుండం దేవాలయానికి వెళ్లి శివయ్యకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వజ్జ సారయ్య, ఎంపీపీ బానోత్ విజయ రూప్‌సింగ్, జడ్పీటీసీ పుల్సం పుష్పలత శ్రీనివాస్, టీపీసీసీ నాయకులు చల్లా నారాయణరెడ్డి, నాయకులు లావణ్య వెంకన్న, కర్ర జనార్ధన్‌రెడ్డి బొల్లం ఐలయ్య, అనంతరావు, ఎంపీటీసీ పుష్పలత నరేందర్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాల్లో అర్హులను ఎంపిక చేయాలి



**కేసముద్రం రూరల్, అక్టోబర్ 12, ప్రభాతవార్త**

గులాబిలకే గృహలక్ష్మి, దళారులకే దళితబంధు అన్న చందంగా స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు వ్యవహరిస్తున్నారని ప్రభుత్వ పథకాల అర్హులను ప్రజాక్షేత్రంలో ఎంపిక చేయాలని ఎమ్మార్పిఎస్ జిల్లా కార్యదర్శి, కాంగ్రెస్‌పార్టీ గ్రామ అధ్యక్షుడు జల్లె యాకాంబ్రం డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని కాట్రపల్లి గ్రామంలో గ్రామస్థులతో కలసి నిరసనకు దిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో గృహలక్ష్మి , దళితబంధు పథకాల లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు జరిగాయని ఆరోపించారు. స్థానిక ప్రజాప్రతినిదులు, బిఆర్ఎస్ నాయకుల అనుచరులకు లబ్ధిచేకూర్చారని ఆవేదన వ్యక్తం చేశారు. అసలైన అర్హులను విస్మరించారని మండిపడ్డారు. వెంటనే సంబందిత జిల్లా అధికారులు పూర్తి విచారణ చేపట్టి నిజమైన అర్హులను ఎంపిక చేసి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అహల్యాదేవి, జల్లే సుమలత, ఎల్లమ్మ, బూరసాయిలు, సౌందర్య, సునిత, సారమ్మ, వెంకటమ్మ, లావణ్య, స్వామి, రమేష్, సాంబయ్య, సహదేవ్, వెంకన్న, సోములు తదితరులు పాల్గొన్నారు.

# గులాబి నేతల్లో గుబులు పుట్టిస్తున్న మార్పు కలకలం

**- మహబూబాబాద్‌లో మార్పు కోరుకుంటున్న ప్రజలు**
**- బిఆర్ఎస్‌ను విస్మరిస్తున్న ప్రజలు**

*మహబూబాబాద్, అక్టోబర్12, ప్రభాతవార్త*

మహబూబాబాద్ నియోజకవర్గ ప్రజలు బిఆర్ఎస్ పార్టీని విస్మరిస్తున్నారు. గత రెండ దఫాలుగా బిఆర్ఎస్‌కే పట్టం కట్టాం ఈసారి మాత్రం మార్పు కోరుకుంటున్నట్లు నియోజవర్గంలో చర్చ ఊపందుకుంది. ప్రతి గ్రామం, తండాలకు వెళ్లి అడిగినా ఏ నోట విన్నా ఇదే మాట చర్చనియాంశంగా మారింది. గత పది సంవత్స రాలుగా బిఆర్ఎస్ పార్టీని గెలిపించినా మాకు ఎలాంటి సౌకర్యాలు, సంక్షేమ పథకాలు అందలేదని కేవలం ఆ పార్టీ నాయకులకే అందాయని వారు బహిరంగంగానే ఆరోపిస్తున్నారు. ఇటీవల సిఎం కేసిర్ ప్రవేశపెట్టిన బిసి బంధు, మైనార్టీబంధు, దళితబంధు, గృహలక్ష్మి వంటి తదితర సంక్షేమ పథకాలు నిజమైన ఏ



ఒక్క లబ్ధిదారునికి చేరలేదని కేవలం బిఆర్ఎస్ నాయకుల అనుచరగళానికే చేరాయని వారు చెప్పకనే చెబుతున్నారు. గత పది సంవత్స రాలలో నిరుపేద కుటుంబాల జీవితాలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా మా బతుకులు తయారయ్యాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈసారైనా పార్టీని మారిస్తే తమ బతుకులు మారుతాయని వారు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వకుండాగానే నేతలు ప్రచారంలోకి దిగకముందే ప్రజల్లో ఇంత మార్పు వస్తే రేపు ఆరు గ్యారెంటి పథకాలతో ప్రజల్లోకి వెళితే ఇక అధికార పార్టీకి కష్టకాలమే. కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆశిస్తున్న భూక్యమురళీ నాయక్ వైపు ప్రజలు మొగ్గుచూపుతున్నారు. కాంగ్రెస్ నుండి భూక్య మురళీనాయక్ సతీమణి ఉమ గతంలో కాంగ్రెస్ పార్టీ నుండి మహబూబాబాద్ మున్సిపల్ చైర్మన్‌గా విధులు నిర్వహించిన సమయంలో మున్సిపాలిటిని అన్నిహంగులతో సుందరంగా తీర్చిదిద్దిన ఘనత ఆమెకే దక్కుతుంది. వీరికి రాజకీ యంలో మంచి పేరుప్రఖ్యాతలు ఉండడం, గతంలో వారి తండ్రి మహబూబాబాద్ జెడ్పిటిసిగా సేవలందించిన అనుభవం వారికి ఉంది. మరోవైపు డాక్టర్‌గా నియోజకవర్గంలో సేవ లందించి గుర్తింపు పొందిన మురళీనాయక్‌నే గెలిపించు కోవాలని ప్రజలు ఆరాటపడుతున్నారు. అయితే ఈసారైన మా బతుకుల్లో వెలుగులు వస్తాయని అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్య మవుతుందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# ఎంపిడిఓ కార్యాలయంలో రూ.25లక్షలు స్వాహా..!

**ప్రభుత్వం సొమ్ము కంప్యుటర్ ఆఫరేటర్ల ఏకౌంట్లలోకి...**
**విచారణకు కలెక్టర్ ఆదేశాలు**
**గ్రామపంచాతీలకు కలెక్టర్ సంజాయిషీ నోటీసులా ?**
**ఎంపిఓకు మెమో జారీ చేరిన కలెక్టర్**

*మహాబూబాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త*

జిల్లాలోని నెల్లికుదురు ఎంపిడిఓ కార్యాలయంలో సుమారు రూ. 25లక్షల మేర అవినీతి జరిగినట్లు విశ్వసనీయ సమాచారం. వివరాల్లోకి వెళితే.. జిల్లాలోని నెల్లికుదురు మండలం ఎంపిడిఓ కార్యాలయంలో ఇటీవల మండలంలోని గ్రామ పంచాయతీలకు గ్రామపంచాయతీల బ్లిచింగ్ పౌడర్ మొదలైన మరికొన్ని కొనుగోలు చేసుకున్న సాధరణ ఐటెంలకు గాను బిల్లులు చెల్లించ డానికిగాను, అయా బిల్లులకు సంబందిత ఏజెన్సీ పేరుమీద ఖాతాలో వేయాలి. ఈ ఏజెన్సీ నుండి గ్రామపంచాయతీలకు చెల్లించాల్సిన బిల్లులు చెల్లించాల్సి ఉంది, కానీ మండలంలోని గ్రామపంచాయతీలకు చెల్లించాల్సిన బిల్లులకు ఏజెన్సీ కాకుండా అందులో అఫరేటర్లుగా పనిచేస్తున్న అఫరేటర్లు ఇద్దరిపై నేరుగా డబ్బులు వారివారి అకౌంట్లలోకి కొట్టుకున్నట్లు వచ్చిన సమాచారం మేరకు, ఇటీవల డిఎల్‌పిఓ సంబందిత కార్యాలయాన్ని సందర్శించి విచారణ చేపట్టగా కంప్యుటర్‌లు తమతమ ఏకౌంట్లలోకి జిపి ఒక్కంటికి రూ. 70వేల చొప్పున 36 జిపి డబ్బులను తరలించారని తెల్సిన క్రమంలో డిఎల్‌పిఓ తన నివేదికను జిల్లా కలెక్టర్ శశాంకకు సమ ర్పించిన నైద్యంలో కలెక్టర్ ఎంపిఓకు మోమో జారియగా, సంబందిత గ్రామ



పంచాతీలకు సంజాయిషీ నోటీసులను అంద చేసినట్లు విశ్వనీయ నమ్మదగిన సమాచారం. ఏది ఏమైనప్పటికి గ్రామ పంచా యతీల నిధులు కంప్యుటర్ ఆఫరేటర్లు ఏ విదంగా తమతమ వ్యక్తి గత అకౌంట్లలోకి ప్రభుత్వ సొమ్మును తరలించారు ? ఇందులో అధికారుల బాగస్వామ్యమేమైనా ఉందా ? కంప్యుటర్ అఫరేటర్లకు సహకరించిన అధికారులేవ్వరు అనే విషయాలు అధికారుల విచారణలో తెలియాల్సి ఉందని ప్రజలు ఆసక్తిగా ఎదిరిచూస్తున్నారనేది నిజం.

# కాంగ్రెస్ గూటికి మాజీ మావోయిస్టు నేత గాజర్ల అశోక్

*హన్మకొండ,ప్రభాతవార్త ప్రతినిధి*

మాజీ మావోయిస్టు రాష్ట్ర నేత గాజర్ల అశోక్ అలియాస్ ఐతు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. గురువారం టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. జయ శంకర్ జిల్లా టేకుమట్ల మండలం వెలిశాల గ్రామానికి చెందిన గాజర్ల అశోక్ నాటి పిపుల్స్ వార్ నేటి మావోయిస్టు పార్టీల్లో సుమారు 25సంవత్సరాలుగా పార్టీల్లో పని చేస్తూ అంచలచెలుగా రాష్ట్ర స్థాయి నేతగా ఎదిగారు. కాగా ఒకే కుటుంబం నుండి తనతో పాటు ఇద్దరు సోదరులు ఉద్యమ బాట పట్టి కేం ద్రం



మావోయిస్టు కమిటీ స్థాయికి ఎదిగి నేపథ్యం కలిగిన గాజర్ల అశోక్ 2016లో అనారోగ్య కారణాలతో ఉద్యమ బాట విడి జనజీవన స్రావంతిలో కలిశారు. నాటి నుండి నేటి వరకు సాదరణ జీవితం గడుపుతూ కొన్నాళ్లుగా రాజకీయ రంగ ప్రవేశానికి తీవ్ర ప్రయ త్నాలు కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలోనే పరకాల కాంగ్రెస్ పార్ట్ అభ్యర్థిగా తనకు అవకాశం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ నేతలతో గత నెలల నుండి చర్చలు జరిపినట్లు తెలుస్తుంది. ఈ క్రమంలోనే ఆయన కాం గ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నట్లుగా హన్మకొండ జిల్లా వ్యాప్తంగా ప్రచారం జోరంకుంది. కాగా కాంగ్రెస్ అధిష్టానం పరకాల బరిలో గట్టి బిసి నేత కోసం ఎదురు చూస్తున్న క్రమంలోనే అశోక్ కాంగ్రెస్‌లో చేరడం గమనార్హం.

# ఎన్నికల బృందాలకు శిక్షణ ఇవ్వడానికి ట్రేనర్స్ సిద్దంగా ఉండాలి

**-జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

ఎన్నికల బృందాలకు శిక్షణ ఇవ్వడానికి ట్రేనర్స్ సిద్దంగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య ఆదేశించారు. గురువారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి సిబ్బందికి ట్రైనింగ్ ఇచ్చే విషయంపై మాస్టర్ ట్రేనర్స్‌తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి ప్రతీ విభాగానికి ఇప్పటికే పలుదఫాలు శిక్షణ అందించడం జరిగింద న్నారు. మరిన్ని శిక్షణలు ఇవ్వడానికి రాష్ట్ర స్థాయిలో మాస్టర్ ట్రేనర్స్ సిద్దంగా ఉన్నారని, ప్రతీ విషయాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేసి పకడ్బందీగా సంబంధిత ఎన్నికల బృందాలకు శిక్షణ ఇవ్వడానికి ట్రేనర్స్ సిద్దంగా ఉండాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ



అధికారి కె.రాము, కలెక్టరేట్ పరిపాలన అధికారి పి.రవీందర్, మాస్టర్ ట్రేనర్స్ తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ సంక్షేమ పథకాలే కొండంత అండ

**-డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్**

*మరిపెడ, అక్టోబర్12, ప్రభాతవార్త*



టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ సంక్షేమ పథకాలే టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించుటకు గొండంత అండగా ఉంటాయని డోర్నకల్ ఎమ్మెల్యే డి.ఎస్ రెడ్యానాయక్ అన్నారు. గురువారం మరిపెడలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని కులాల, వర్గాల వారికి సముచిత స్థానం దక్కేవిధంగా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టామన్నారు. నియోజకవర్గంలోని ఇంటింటికి సంక్షేమ పథకాలు అందాయని గుర్తుచేశారు. త్వరలో పట్టాదారు పాస్‌పుస్తకాలు కలిగిన ప్రతి రైతుకు పెన్షన్ మంజూరు చేస్తామని హామి ఇచ్చారు. టిఆర్ఎస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఇతర పార్టీ నాయకులకు దిమ్మతిరిగే విధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు, జెడ్పిటిసిలు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మీడియా సెంటర్ ప్రారంభం

*మహబూబాబాద్, అక్టోబర్12, ప్రభాతవార్త*



మహబూబాబాద్ జిల్లా సమీకృత భవన సముదాయంలోని జిల్లా పౌరసంబందాల అధికారి కార్యా లయంలో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్‌ను మొదటి అంతస్థులోని ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూంను జిల్లా కలెక్టర్ శశాంక అదనపు కలెక్టర్ డేవిడ్‌తో కలసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాస్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎంసిఎంసి కమిటీ ద్వారా జిల్లాలో అనుమతి పొందిన జాతీయ పార్టీలు, ప్రాంతీయ పార్టీలు, ఇతరులు ఈ కేంద్రం ద్వారా ప్రచురణ పత్రాలే కాని ఏవైనా ప్రకటనలు చేయుటకు అనుమతులు ఇవ్వబడునని దీనికోసం నిర్ధేశించినటువంటి పత్రాలలో ధరఖాస్తు చేసుకోవాలన్నారు. ముందస్తు అనుమతులు పొందకుండా ప్రచురణ జరిపిన టివి, కేబుల్ మాద్యమాలను ఎటువంటి ప్రకటనలు చేసినా దీనిని ఉల్లంఘున క్రింద పరిగణింపబడుతుందని నోటీసులు జారీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కేంద్రం ద్వారా రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఇతరులు పొలిటికల్‌గా చేసినటువంటి ఖర్చులపైన నిఘాఉంచి వారి యొక్క ఖర్చును నమోదు చేయడం కమాండ్ కంట్రోల్ ద్వారా పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధకశాఖ అధికారి సుధాకర్, గ్రౌండన వాటర్ అధికారి సురేష్, డిపిఆర్‌వో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాలన మానవ వనరుల విభాగంలో శ్రమదానం

*ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 12 ప్రభాతవార్త :*



కేయూలోని ప్రభుత్వ పాలన, మానవ వనరుల విభాగం ఆధ్వర్యంలో విద్యా ర్థులు శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రభుత్వ పాలన విభాగాధిపతి ప్రొఫెసర్ పెదమల్ల శ్రీనివాసరావు మాట్లా డుతూ విద్యార్థులందరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడమే కాకుండా పచ్చదనం పరిశుభ్రత పాటిస్తూ సమాజాభివృద్ధికి కృషి చేయాలని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో విభాగం సీనియర్ ఆచార్యులు ప్రొ. తోపుచర్ల యాదగిరిరావు, డాక్టర్ ఆకుతోట శ్రీనివాసులు, డాక్టర్ చీకటి శ్రీను, డాక్టర్‌సుచిరితపాల్, డా. ఉమాశంకర్, డా. శ్రీశైలం, డా. గుగులోతు లింగం, పరిశోధక విద్యార్థులు విభాగం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.